# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18, జూన్ 2023 | 16 పేజీలు


## దేశానికి దిక్సూచిగా నిలుస్తున్న
# తెలంగాణ రాష్ట్రం

### అభివృద్ధి చేసే నాయకుడినే ఎన్నుకోవాలి

### మంత్రిగా చేయని పనులు పుట్ట మధు చేసి చూపించాడు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

### ఖమ్మంపల్లి - తాడిచర్ల బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి



2వ పేజీలో...

**ముత్తారం, ప్రభాతవార్త:** దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరుపై రూ.50కోట్లతో నిర్మించిన ఖమ్మంపల్లి-తాడిచర్ల బ్రిడ్జీని మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌లతో కలిసి శనివారం ప్రారంభించారు.

## పర్లపల్లి గ్రామ పంచాయితీకి ఐఎస్ఓ గుర్తింపు

16లో...




## గిరిజనుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి

**లంబాడితండాలో నిర్వహించిన గిరిజన దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**



16లో...

**ఓదెల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఓదెల మండలం లంబాడి తండాలోని ప్రాథమిక పాఠశాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన తెలంగాణ గిరిజన దినోత్సవ గ్రామ సభలో కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.
















# దేశానికి దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం



మొదటి పేజి తురువాయి..

అదేవిధంగా ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి రంగయ్యపల్లి నుంచి ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జీ వరకు 5.5కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 40 ఏళ్లుగా మంథని నియోజక వర్గాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పాలకులు అభివృద్ధిని విస్మరించారని అన్నారు. మంత్రిగా చేయలేని పనులు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గంలో చేసి చూపారని అన్నారు. మంథని నియోజక వర్గంలో 23 బ్రిడ్జీలను నిర్మించిన చరిత్ర పుట్ట మధూకర్‌కే దక్కిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజలను తీర్చే నాయకుడినే ప్రజలు ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ పటిష్టతకు పాటు పడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. అయినప్పటికీ గత ఎన్నికల్లో పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఓటమి చెందడంతో మంథని అభివృద్ధి ఐదేళ్లు వెనుకబడి పోయిందని అన్నారు. ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**కుటుంబ పాలనతో ఆమడ దూరంలో మంథని అభివృద్ధి...**

**జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

మంథని నియోజక వర్గంలో దశాబ్దాలుగా ఒకే కుటుంబ పాలనతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఖమ్మంపల్లి మానేరుపై వంతెన లేకపోవడంతో గతంలో ఈ ప్రాంతానికి చెందిన వాగు దాటుతుండటంతో వరదల్లో కొట్టుకుపోయి చాలా మంది ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. అయినా ఆనాడు పదవుల్లో ఉన్న పాలకులు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన ఏనాడు చేయలేదని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాను ఎమ్మెల్యేగా గెలవకపోయినప్పటికీ మంథని నియోజక వర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఖమ్మంపల్లి-తాడిచర్ల బ్రిడ్జీ నిర్మాణం కోసం మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి ఐదు గంటల్లో జీవో తీసుకు వచ్చానని అన్నారు. అభివృద్ధి చేస్తున్నప్పటికీ తనపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని, తాను చేస్తున్న అభివృద్ధి చర్చ ప్రతి చోటా జరగాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, భూపాలపల్లి జడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపిపిలు జక్కుల ముత్తయ్య పటేల్, ఆరెల్లి దేవక్క కొంరయ్య, జడ్పిటిసిలు చెలుకల స్వర్ణలత, తగరం సుమలత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, మాజీ జడ్పిటిసి గొనే శ్రీనివాస రావు, ముత్తారం, మల్హర్ పిఎసిఎస్ చైర్మన్లు గుజ్జుల రాజిరెడ్డి, మల్క ప్రకాష్ రావు, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిటిసి అల్లం తిరుపతి, మల్హర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాఘువ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జక్కుల సదానందం గౌడ్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మండల ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్**



**చందుర్తి, ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం 20 లక్షలతో నిర్మాణం కాగా భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగాశనివారం గిరిజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన అభ్యున్నతికి, ఆత్మ గౌరవానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. నూతన రాష్ట్రంలో 3,146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిందన్నారు. 2014 నుండి 53000 కోట్ల రూపాయలు ఎస్టీలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతానికి పెంచి గిరిజనులకు పెద్దపీట వేశారన్నారు. గిరిజన సమగ్రాభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దశాబ్దాలుగా అణచివేయబడిన తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకొని స్వీయ పరిపాలనలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమం కొరకు చేస్తున్న సంస్కరణలు దేశానికే దిక్సూచిలా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర గిరిజనశాఖ మంత్రి తెలిపారన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 2000 సంవత్సరంలో జర్మనీ నుండి కోటి రూపాయలు తీసుకొచ్చి ఎర్ర చెరువు, పటేల్ చెరువు అనుసంధానం చేసి ఇక్కడి ప్రాంతానికి నీళ్ళు అందించే కార్యక్రమం ఆనాడు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి దేవునితండా, జలపతితండాలతో 23 ఏండ్ల అనుబంధం ఏర్పడిందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేసుకొని మిగిలిన అన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. వచ్చే మాసంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కొరకు గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభం కాబోతున్నదని అర్హులైన ప్రతిఒక్కరికి పారదర్శకంగా ఇండ్లను అందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోడు భూముల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారం చేస్తారని అందుకోసమే కమిటీవేసి రెవెన్యూ, అటవీశాఖ వారితో సర్వే జరిపిస్తున్నారని పోడు భూముల సమస్యలు తప్పకుండా పరిష్కారం చేస్తామన్నారు. దేవుని తండాలో ఆర్‌వో ప్లాంట్‌కు 3 లక్షలు, 172 మంది రైతులకు రైతుబంధు ద్వారా దాదాపు 68 లక్షలు, 18 మందికి కల్యాణలక్ష్మి ద్వారా 18 లక్షలు, 301 మందికి నెలకు పెన్షన్ల ద్వారా దాదాపు 6 లక్షలు, మహిళా భవనానికి 5 లక్షలు, ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలు, 50 లక్షలతో సీసీ రోడ్లు వేసుకున్నామని తెలిపారు. జలపతి తండా నుండి గోవిందరావుపేట రోడ్డు కొరకు, 1 కోటి 10 లక్షలు, దేవుని తండా నుండి జలపతి తండాకు రోడ్డు కొరకు, జలపతి తండాకు ఆర్‌వో ప్లాంట్ కొరకు, జలపతి తండా మహిళ భవనం కొరకు సేవాలాల్ దేవాలయానికి ప్రహరీ గోడ కొరకు, సీసీ రోడ్లకునిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ నాగం కుమార్, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఎంపిడివో రవీందర్, ఎంపీవో ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మంచినీళ్ల దినోత్సవం, తెలంగాణ హరితోత్సవం, తెలంగాణ విద్యా దినోత్సవం, తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాలను పెద్దఎత్తున ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ దినోత్సవాల్లో ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఎక్కువ మొత్తంలో హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పండుగ వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రచార సామాగ్రి చేరేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ హరితోత్సవం సందర్భంగా పెద్దఎత్తున మొక్కలు నాటించాలని, ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ విద్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులను భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేపడుతున్నామని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణకు హరిత దినోత్సవం సందర్భంగా ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా ద్వారా ప్రతి గ్రామంలో మొక్కలు నాటించి సంరక్షించే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. టెలీ కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ తెలంగాణ మంచినీళ్ల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, డబ్బా గ్రామంలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామ, పట్టణ ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 21వ తేదినా నిర్వహించనున్న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురు ద్వారాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించాలని, సుందరంగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ మతస్తుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక మందిరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. అలాగే ఆయా ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎల్.సాయిబాబా, జిల్లా పశు సంరక్షణ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కోటను సందర్శించిన ఆర్కియాలజిస్టులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల కోట కాకతీయుల నాటి కట్టడం. చాలా ప్రాముఖ్యత కలిగిన కోట. జగిత్యాల కోటను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి హైదరాబాద్ నుంచి జవహార్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు గురువారం నాడు వచ్చారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్, ఆర్కిటెక్చర్ విభాగంలో నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అధ్యయనం చేశారు. ఆర్కిటెక్చరల్ డాక్యుమెంటేషన్ కోర్సులో భాగంగా జగిత్యాల జిల్లాలో క్లాక్ టవర్ చుట్టూ ఏర్పడిన స్థిరనివాసాలు, సామాజిక సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక, చేతి వృత్తిల చరిత్రను తెలుసుకోవడం కోసం జగిత్యాల ప్రజలను, ప్రముఖ రచయిత, హిస్టారియన్, జయశెట్టి రమణయ్యను కలిసారు. శుక్రవారం రోజున జగిత్యాల కోటను వివిధ డాక్యుమెంటేషన్ పద్ధతులతో కొలిచి, నిర్మాణంలోని నైపుణ్యతను, ప్రణాళిక రూపంలో డ్రాయింగ్ తయారు చేశారు. సమగ్ర రిపోర్ట్‌ను జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌కు సమర్పిస్తారు. ఇదే విషయంపై అదనపు కలెక్టర్ మంద మకరంద్‌ను కలువగా వారు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ అధ్యయనం ప్రక్రియ ఎంజిఎన్ ఫెలో నవ్య, జెఎన్ఎఫ్ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పద్మశ్రీ, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ బిందు భార్గవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదిత్యమూర్తి, ఆర్కిటెక్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పంపు డ్రైవర్‌గా మారిన సర్పంచ్



**తిమ్మాపూర్:** మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన పంపు డ్రైవర్ కు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా గత మూడు, నాలుగు రోజులుగా నల్లా నీళ్లు రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సర్పంచ్ మేడి అంజయ్య పంపు డ్రైవర్ గా మారి గ్రామంలోని అన్ని వీధులకు నల్లా నీళ్లు అందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా తన ఉదారతను చాటుతున్నారు. ఈ సందర్భంగాగ్రామస్తులు సర్పంచ్ చేస్తున్న సేవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బాల్యవివాహా ప్రయత్నాన్ని అడ్డుకున్నఅధికారులు

**తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలూగునూర్ తమిళ కాలనీ కి చెందిన ఇద్దరు మైనర్లకు వివాహం చేయుటకుఎంగేజ్మెంట్ జరుపుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, అంగన్వాడీ టీచర్ బాలల పరిరక్షణ అధికారులకు తెలుపడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని అబ్బాయి, అమ్మాయి తల్లీ దండ్రలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులో పెళ్లి చేయడం, చేసుకోవడం సహకరించడం, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని అన్నారు. ఒక వేల అలా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ రోజు అబ్బాయి, అమ్మాయి మరియు వారి తల్లిదండ్రులను బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచి వారి సమక్షంలో అప్పగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ శాంత, 1098ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సంపత్, సూపర్‌వైజర్ శ్రీలత, ఐసీపీస్ ఔట్రీచ్ వర్కర్, రమేష్, చైల్డ్ లైన్ 1098 టీమ్ మెంబర్ పుష్పలత పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ పట్టుకున్న పోలీస్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అక్రమ పిడిఎస్‌ను టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి పట్టుకున్నారు. అక్రమ పిడిఎస్ తరలిస్తున్న సమాచారం టిఎస్ 01యిబి 4798గల ట్రాలిలని పట్టుకోని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమ పిడిఎస్ రవాణ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అటో సిజ్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరిలించినట్లు తెలిపారు. ఈ తనీఖిలో శ్రీకాంత్, రాజేష్, తిరుపతి, మహిపాల్, శ్రీనివాస్, అక్షర్ సమీయెద్దిన్ పాల్గొన్నారు.



## సిఎం కెసిఆర్ పాలనలో గిరిజన తండాలకు మహర్దశ

పాలకుర్తి, ప్రభాతవార్త:



సమాజానికి దూరంగా అడవీలో కాలం వెల్లదీసిన గిరిజనులకు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ పాలనలో మహర్దశ వచ్చిందని బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా శనివారం మండలంలోని బామ్లానాయక్ తండాలో గిరిజనోత్స వ కార్యక్రమం జరిగింది. గిరిజన హితమే సర్కారు అభిమతంగా వివక్షకు గురైన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి కెసిఆర్ ఊతం ఇచ్చారని రాజు నాయక్ అన్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలతోపాటు గిరిజనులకు కూడా అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకు వచ్చారని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కూడా పెంచడం పట్ల గిరిజనుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని అన్నారు. అనంతరం ఈ తండాకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఆట పాటలతో నృత్యాలు చేశారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో వారి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, జడ్పిటిసి సంధ్య, ఎంపిఓ షబ్బీర్ పాషా, ఉప సర్పంచ్ తిరుపతి, కో ఆప్షన్ మెంబర్ వస్త్రం, పాలక వర్గ సభ్యులు శారద, జైపాల్, శ్యామ్యూల్, జమున, సమ్మక్క తదితరులున్నారు.

## బొగ్గు గని కార్మికుల మెరుగైన సిఎంపిఎఫ్ డిజిటల్ ఆన్‌లైన్ సిస్టం సేవలు వెల్లడించిన బోర్డు సభ్యులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బొగ్గు గని కార్మికుల మెరుగైన సిఎంపిఎఫ్ డిజిటల్ ఆన్‌లైన్ సిస్టం సేవలపై సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆషీష్ మూర్తి వెల్లడించినట్లు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టీ బోర్డు సమావేశం కమీషనర్ విజయ్ కుమార్ మిశ్రా అధ్యక్షతన శనివారం దన్‌బాద్‌లో జరిగిందని తెలిపారు. సింగరేణి బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ భవిష్యత నిధిపై బిఎంఎస్ జాతీయ నాయకత్వం సమష్టిగా తీసుకున్న నిర్ణయం, భవిష్య నిధి వివరాలను ఎల్లప్పుడూ కార్మికులు తన ఖాతా వివరాలను చూసుకునే విధంగా ఉండాలని, పారదర్శకత పాటించాలని, అవినీతికి తావు లేకుండా మెరుగైన సేవలు అందించేందుకు డిజిటల్ ఆన్‌లైన్ సిస్టం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రం అందించిన వెంటనే బొగ్గు గనుల కార్యదర్శి అమృత లాల్ మీనా, సిఎంపిఎఫ్ కమీషనర్ వికె మిశ్రా ఆన్‌లైన్ సిస్టం ఏర్పాటుకు బిఎంఎస్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే త్వరలోనే ఆన్‌లైన్ సిస్టం ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసిన వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల హక్కుల పరిరక్షణ, సంస్థ సంరక్షణ కోసం నిరంతరం అవిశ్రాంతమైన సేవలు కొనసాగిస్తామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్ట ణంలోని అపరేషన్ విభాగంలో 33/11కెవి గంగాపురి 11కెవి ఫీడర్ కోసం పిపెంఐ షెడ్యూ ్యల్ చేయటం జరుగుతుందని అందుచేత పట్టణంలోని కొని ్న ప్రాంతాల్లో విద్యుత సరఫరా ఉండదని ఏఇ మల్లయ్య తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు పట్టణంలోని ఆర్టీసీ డిపో, ఎరుకల గూడెం, అంబేడ్కర్ నగర్, పాతపెట్రోల్ బంక్, గంగాపురి, సూరయ్యపల్లి, శ్రీరాంనగర్, కూచ్‌రాజ్‌పల్లి ప్రాంతాల్లో విదు ్యత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు.

## మడిపల్లిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) అమెరికా వైద్యుల ఆధ్వర్యంలో 2వ విడత ఉచిత మెగా వైద్య శిబిరం

**-- ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి**

**-- అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఆదివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అమెరికా వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు అందిస్తున్న 2వ విడత ఉచిత వైద్య సేవలను మడిపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్ కోరారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం భారతదేశ మూలానికి చెందిన అమెరికా వైద్యుల సంఘం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో గ్రామ దత్తత పథకం కింద 61వ గ్రామంగా మడిపల్లి గ్రామం ఎంపిక



కాగా జనవరిలో మొదటి విడత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. మడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు అమెరికా వైద్యుల బృందంచే 2వ విడత ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికా వైద్యుడు నేరెళ్ళ దామోదర్ తల్లిదండ్రులు స్వర్గీయ నేరెళ్ళ రాధమ్మ - రామస్వామి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత, జనరల్ వ్యాధులు, పీడియాట్రిక్, కంటి పరీక్షలు, మధుమేహం, ఆర్థోపెటిక్ అనేక ఆరోగ్య సంరక్షణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు అమెరికా వైద్యులు సంయుక్తంగా అంది స్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్ ఎండి, అమెరికా వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల బృందం, ఇతర స్థానిక వైద్యులు, తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## క్రీడలు స్నేహభావాన్ని మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**-- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



క్రీడలు స్నేహభావాన్ని, శారీరక ధృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని జమ్మికుంట మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. పొల్సాని వేణు రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం జమ్మికుంట మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... విద్యార్థులు విద్యాతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్స న్ దేశిని స్వప్న కోటి, కౌన్సి లర్లు దిడ్డి రాము, పొనగంటి రాము, పొనగంటి మల్లయ్య, మారేపల్లి బిక్షపతి, పొనగంటి సారంగం, శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, రావికంటి రాజు, బచ్చు శివ శంకర్, రామడుగు రవీందర్ రావు, ఆర్గనైజర్స్ రాజు, శశి తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



శనివారం ఉదయం ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు జమ్మికుంట రైల్వే స్టేషన్ సమీపంలో గల ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద డిఎన్ లైన్‌లో వెళ్ళే ఏదో రైలు బండి ఢీకొని మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు, మృతుడు నలుపు రంగు షర్ట్, బూడిద రంగు షార్ట్ (నిక్కర్) ధరించి ఉన్నాడు. శవాన్ని హుజురాబాద్ గవర్నమెంట్ హస్పటల్ మార్చురీలో భద్రపర్చారు. ఎవరికైనా ఏమైనా వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కంసాల శ్రీనివాస్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో ఇటీవల రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి బంధువు బద్దం దేవయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం టిఆర్ఎస్ నాయకులు కరీంనగర్ కార్పొరేషన్ కంసాల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు తో పాటు మల్యాల ఎంపిటిసి ఆగంతం రవళి వంశీధర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ జనగాం శేఖర్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన రమేష్, సాంబన్న, కోటేశ్వర్, శ్రీధర్, గుండేటి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## ఆర్జీత్రీ ఏరియా నూతన జిఎంగా బాధ్యతలు చేపట్టిన ఎన్.సుధాకర్ రావు

రామగిరి-ప్రభాతవార్త




రామగుండం త్రీ ఏరియా జనరల్ మేనేజరుగా శనివారము పదవి బాధ్యతలను చేపట్టిన ఎన్.సుధాకర్ రావు.పదవి బాధ్యతలను చేపట్టేముందు ఎస్ఎంఎస్ ప్లాంటు నందుగల దుర్గామాత ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం జిఎం కార్యాలయం నందు ఆర్జీటు జీఎం ఇంచార్జి జీఎం ఆర్జీత్రీ ఎ.మనోహర్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతము ప్రాజెక్టు మరియు ప్లానింగ్ కార్యాలయంలో జిఎంగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సుధాకర్ రావును ఆర్జీత్రీ ఏరియా జిఎంగా ఇటీవలె బదిలి చేశారు.పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆర్జీత్రీ ఏరియా లోని వివిధవిభాగాల అధిపతులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు జిఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా జిఎం మాట్లాడుతూ అందరము కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిద విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సంఘాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



సంఘాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని అఖిల గాండ్ల తిలకేశ్వర సంఘ నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరీ ఉత్తర్వుల పత్రాన్ని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి కలిసి డాక్టర్ సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సంఘాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను అందజేశారన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నియోజక వర్గంలోని అన్ని కుల సంఘాలకు నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేశా రన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ శివప్రసాద్, కనుకయ్య వీరయ్య, సత్తయ్య, శ్రీనివాస్, తిరుపతి రవి, భాస్కర్, రాజమౌళి, మల్లయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమంలో పారిశుద్ధ్య హరితహారంలో 2అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ అవార్డులను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకోగా, మున్సిపల్ కమీషనర్ అయాజ్‌ను పలువురు ముస్లీం యూత్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ, ఫహీం, అహ్మద్ ఇలాహి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో వింత ఘటన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో శనివారం వింత ఘటన చోటు చేసుకుంది. గత మూడు రోజుల క్రితం ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి అభరణాలు, డబ్బులు ఎత్తుకెళ్లారు. గమనించిన ఆలయ సిబ్బంది ఆలయ సొత్తు కాజేశారని బాధలో మునిగిపోయారు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల్లో గుర్తు తెలియని దుండగులు శనివారం ఆలయం ముందు ఎత్తుకెళ్లిన అభరణాలను గుడి ఆవరణలో వదిలివెళ్లారు. ఈ ఘటనలో స్వామివారి భక్తులు దేవుని మహిమతోనే నగలు మళ్లీ వచ్చి చేరాయని చర్చించుకుంటున్నారు.

## కోరుట్లకు రెండు అవార్డులు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రగతి అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఈ రెండు అవార్డులు కోరుట్ల మున్సిపాలిటీ సొంతం చేసుకోగా, అట్టి అవార్డులను మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కమీషనర్ ఎండి. అయాజ్‌లు పురపాలక సంఘ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. పారిశుద్ధ్య విభాగంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్వాహణపై ఒక అవార్డు, సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్‌కు మరో అవార్డు దక్కింది.

## " తల్లి నా వెలిశాల నీకున్నది చరిత్ర చాలా " పోస్టర్ ఆవిష్కరించిన అంబాల ప్రభాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



" తల్లి నా వెలిశాల నీకున్నది చరిత్ర చాలా " ప్రజాకవి సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ రాసిన పాటకు 20 ఏండ్లు గడిచిన సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో పోస్టర్ ను జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఈనెల 25న వెలిశాల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సాయంత్రం గొప్ప కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. నాడు ఉన్న పరిస్థితులను అనుకూలంగా ఉద్యమాలకు పురిటిగడ్డ అయినటువంటి ఎందరో త్యాగధనులను అందించి రక్తాన్ని చిందించిన వెలిశాల గ్రామానికి నిత్యం నిర్బంధం నక్సలైట్ల, పోలీసుల మధ్య తుపాకుల మోతల శబ్దాలతో నిరంతరం ప్రజలు భయభ్రాంతులతో నివసిస్తున్న సందర్భాన్ని ఆ గ్రామ చరిత్రను రాసి కళ్లకు కట్టినట్లు పాట ద్వారా అందించి యావత్ ప్రజాకవి, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ కు కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. కాబట్టి జమ్మికుంట ప్రాంతంలో కవులు, కళకారులు, అభిమానులు, మేధావులు, ప్రజలు ఆ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారాస యువజన నాయకులు అంబాల రాజు, కళాకారులు కాశీ సంధాన్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కంసాల శ్రీనివాస్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో ఇటీవల రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి బంధువు బద్దం దేవయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం టిఆర్ఎస్ నాయకులు కరీంనగర్ కార్పొరేషన్ కంసాల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు తో పాటు మల్యాల ఎంపిటిసి ఆగంతం రవళి వంశీధర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ జనగాం శేఖర్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన రమేష్, సాంబన్న, కోటేశ్వర్, శ్రీధర్, గుండేటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందించిన జడ్పీ చైర్మన్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన గుర్రాల శారదకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం జడ్పీచైర్మన్ పుట్ట మధు అందించారు. ఇటీవల కిడ్నీకి సంబంధించిన వ్యాధితో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి జడ్పీ చైర్మన్ కార్యాలయం ద్వార దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 7,500 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్, గుర్రం మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తక్కలపల్లి, సిరికొండ బ్రిడ్జీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బ్రిడ్జీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జీ వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి, అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు చేపట్టాలని శిలఫలకానికి నిరసనగా పాలాభిషేకం చేసి, కొబ్బరి కాయలు కొట్టామన్నారు. 2016లో ఆర్భాటంగా చేపట్టిన బ్రిడ్జీ నిర్మాణ కార్యక్రమం అర్ధాంతరంగా ఆగిపోవడానికి కారణం ఎవరన్నారు. బ్రిడ్జీ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌కు డబ్బులు ప్రభుత్వం ఇవ్వకపోవడం కాంట్రాక్టర్ పాలకులకు లంచాలు ఇవ్వకపోవడం అనే పరిస్థితి ప్రజలకు అర్థం కావడం లేదని, తక్కపల్లి గ్రామ ప్రజలు విద్యార్థులు మండల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు వెంకటేశ్వర్‌రావు, సత్యం, శ్రీనివాస్, విజయ్‌రావ్, గంగారెడ్డి, మారుతి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ప్రకాష్, లింగారెడ్డి, జైపాల్, సత్యం, మహేష్, సురేష్, నవీన్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సమస్యల పరిష్కారంకై ఉద్యమించేందుకు సిద్ధం కావాలని కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్, కోకన్వీనర్‌లు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్‌లు అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన ఫోరం సమావేశంలో పట్టణానికి చెందిన సంబంధించిన పలు అంశాలపై సభ్యులతో చర్చించారు. ఫోరం సభ్యత్వ రుసుమును వంద చొప్పున నిర్ణయించగా మొదటి రోజు ఇరువై మంది సభ్యులుగా చేరినట్లు దీనిని పట్టణంలో విస్తృత పరిచి ఈ నెల 24వ తేది వరకు పూర్తి స్థాయిలో కమిటీ నిర్మాణం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రతినిధులు మానుక ప్రవీణ్, పెద్ద దేవయ్య, ఇలియాస్ ఖాన్, సుతారి రాములు, ఎన్నం రాధ, మహ్మద్ షేక్, రాజగణేష్, విజయ్, మిర్జా, భూమయ్య, అజీజ్, నరేందర్, జావిద్, అలీ, వంశీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక కూలీలతో పారిశుద్ధ్య పనులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో ప్రత్యేక కూలీలతో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ వనతడుపుల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంకే రాకేష్, ఎంపీటీసీ చిట్నేని లతరమేష్, కార్యదర్శి ప్రశాంత్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంతర్గాం నుంచి ఇసుక అక్రమ రవాణా

ఎండపల్లి,ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం నుండి పాలకుర్తి మండలం మీదుగా వెల్గటూర్,ఎండపల్లి,ధర్మారం మండలాలకు ట్రాక్టర్లతో అనునిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది.ఈ వ్యవహారంపై చోద్యం చూస్తున్న సంబంధిత శాఖల అధికారుల తీరుపై పలు విమర్శలు వినివి స్తున్నాయి. ప్రతిరోజు తెల్లవారుజామున ఉదయం పూర్వం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు,సాయంత్రం సమయంలో ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఇసుక అక్రమ రవాణా జోరుగా,యధేచ్ఛగా కొన సాగుతుంది. రోజుకొక్కంటికి యాభై నుంచి వంద ట్రాక్టర్ల వరకు ఇసుక అక్రమ రవాణా కొనసా గుతున్నా ఏ ఒక్క శాఖ,ఏ ఒక్క అధికారి కూడా ఇసుక వైపు కన్నెతి చూడక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాతో హద్దు అదుపు లేని భారీ లోడ్లతో స్పీడుగా వెళ్తుండగా మారేడుపల్లి గ్రామంలో గ్రామస్తులు ట్రాక్టర్లను అడ్డుకొని సంబంధిత అధికారులకు తెలియజేశారు.అధికారుల ప్రతి స్పందనకై మారేడుపల్లి గ్రామస్తులు ఆసక్తితో ఎదురుచూస్తూ ఇక నుంచైనా ఇసుక అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంత్రికి వినతి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం టీయూడబ్ల్యూజెహెచ్ 143 జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఇళ్ల స్థలాల కొరకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాగసముద్రాల శ్రీనివాస్,విశ్వకర్మ,గౌరవాధ్యాక్షుడు ఎలుక భగవాన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి గుండ గంగయ్య,ఉపాధ్యాక్షుడు బేతపు లక్ష్మిరాజం,కోశాధికారి యాంసాని రమేష్,న్యాయ సలహాదారుడు రెడ్డిమల్ల సత్యంలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు


చందుర్తి, ప్రభాతవార్త :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీసు స్టేషన్ నిర్వహణపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, రిసెప్షన్, స్టేషన్ రైటర్, విహెచ్ఎఫ్ సెట్, టెలీ కాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరుచు రూమ్, ఇతర ఆయుధాల గురించి, టిఎస్ కాప్ అందులో ఉన్న ఫ్యూచర్స్, సీసీ కెమెరాల కంట్రోల్ రూం, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని మోటార్ వాహనాలు చట్టాలు వివిధ రకాల బందోబస్తు గురించి, పోగొట్టుకున్న ఫక్షన్ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా దొరికే విధానం గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రం, పోలీసు సిబ్బంది, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# దళిత చిరు ఉద్యోగిపై మోరపల్లి పశువైద్యాధికారి వేదింపులు

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారి డా.నరేష్‌రెడ్డి రాయికల్ మండలంలోని అల్లిపూర్ పివిసిలో ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.కాగా అల్లీపూర్ పివిసిలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న దమ్ముస్వామిని నిధులలో నిమిత్త అకారణంగా బెదిరిస్తున్నాడని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఇంచార్జ్‌గా ఉంటు 3 నెలల నుండి ఒక రోజు కూడా హాజరుకాలేదు.రైతులు పశువులకు వైద్య చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి రాగా వైద్యుని గురించి ఎన్ని రోజుల నుండి రావడం లేదని అడుగగ గత మూడు నెలల



నుండి రావడం లేదని చెప్పగా,హాజరు పట్టికను చూపించమని అడుగగ నేను చూపించాను.అప్పటి నుండి ఇట్టివిషయం అతను మనసులో పెట్టుకున్నాడు.వేదన భరించలేక పోరుమల్లకు పివిసికి డిప్టేషన్ పెట్టుకున్నాను.ఈనెల 9న మా చిన్నమ్మ మృతి చెందగా వైద్యునికి పోన్ ద్వారా సమాచారం తెలిపిన పోన్ లిఫ్ట్ చేయలేదు.ఈనెల 13న పోరుమల్లకు డిప్టేషన్ ఆర్డర్ జిల్లా పశువైద్యాధికారి నాకు ఇవ్వగా అల్లీపూర్ నుండి పోరుమల్లకు రిలీవింగ్ అర్డర్ కొరకు శుక్రవారం మోరపల్లి పివిసికి వెల్లగా విధులకు ఈనెల 11 నుండి 14 వరకు విధులకు హాజరు కావడం లేదని మెమో జారీ చేశాడని పేర్కొన్నారు.కావలనే కక్ష్యసాధింపు చర్యలు చేశాడని,ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్‌కు,జిల్లా ఎస్పీకి పిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.



## ఆదాయాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :



మహిళ సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను కుటుంబ అవసరాలకు కాకుండా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,మహిళ సంఘాల సభ్యులు ఇప్పటికే మండలంలో వివిధ గ్రామాల్లో మంచి నాణ్యమైన యూనిట్లు నెలకొల్పి ఆర్థికంగా ముందుకు వెళుతూ జిల్లాలో మంచి గుర్తింపును పొందుతున్నారని ఆసక్తి ఉన్న ప్రతి సభ్యురాలికి బ్యాంక్ లింకేజి,స్త్రీనిధి,పియంఎఫ్‌యంఇ ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని తెలపడం జరిగింది.శనివారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంజునాథ,విజేత మహిళ గ్రామ ఐక్య సంఘాల సమావేశం జరిగింది.ఇట్టి సమావేశంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో మహిళ సంఘాల పాత్ర గూర్చి,ఐకెపి మార్కెటింగ్ కొనుగోలు నిర్వహణకి సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో మండల ఎపియం వి.గంగాధర్,సర్పంచ్ బోనగిరి నారాయణ, ఎంపిటిసి బూపెల్లి శ్రీనివాస్,సెక్రటరీ సంతోష్,విఓఏ యం.విజయ, యం.పావని, విఓ అధ్యక్షురాల్లు కె.రజిత,సిహెచ్.వనిత ఇంకా పలువురు స్వశక్తి సంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు.

## 'గిరిజన తండా'ల అభివృద్ధికి ప్రాధాన్యత

-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు


మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారాని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మండలంలోని ఎస్ఆర్ తండా గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ రమణతో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్న గిరిజన దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్ఆర్ తండాలో రూ.20లక్షలతో గ్రామ పంచాయితీ భవనం పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ జమున, ఎంపిటిసి రజిత, ఎంపిడిఓ భీమేష్‌రెడ్డి, ఎంపిఓ మహేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు బంజారా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం డబ్బులు త్వరగా చెల్లించాలని బిజెపి ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :



రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ చాలా మంది రైతులకు డబ్బులు చెల్లించడం లేదని,వారికి త్వరగా డబ్బులు చెల్లించాలంటూ బిజెపి ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసి నాలుగు,ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కాలయాపన చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అలాగే బిసి బంధు పథకం కోసం ధరఖాస్తు చేసుకునే విషయంలో కుల దృవీకరణ పత్రాలు జారీచేసే విషయంలో ఆలస్యం అవుతుందని,ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జెజ్జారపు లవన్,సంగెపు గంగారాం,పిల్లి శ్రీనివాస్,ఓరుగంటి చంద్రశేఖర్,బండారు లక్ష్మణ్,ఆకుపత్తిని తిరుపతి,నలుమాసు వైకుంఠం,తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ శ్రీరామరక్ష

-యోగ శిక్షకులు చిట్యాల బాలయ్య

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మనిషి యొక్క సంపూర్ణ ఆరోగ్యానికి యోగ శ్రీరామరక్ష అని యోగ శిక్షకులు చిట్యాల బాలయ్య తెలిపారు. ఈనెల 21న జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకుని ముందస్తు వేడుకల్లో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకరోజు యోగా శిక్షణ కార్యక్రమాని ్న నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యోగాచార్యులు చిట్యాల బాలయ్య యోగాసనాలు, ప్రాణయామం, బ్రీతింగ్, ఆసనాలు నేర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన వయస్సు 100సంవత్సరాలుంటాయని ఇప్పటికి తన పనులు తానే చేసుకుంటానని ఇది నిరంతరం యోగవల్లనే సాధ్యమైందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉదయం ఒక గంట యోగ సాధన చేసినట్లయితే మానసిక ప్రశాంతత, దృడత్వం చేకూరుతుందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రహీం పాషా, మోహన్, శ్రీదేవి, కవిత, రవికిరణ్, రమ్య, యాస్మిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతున్న కాంగ్రెస్**

**-కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా.కుందారపు సాయికుమార్**



మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ ఎండగడుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా.కుందారపు సాయికుమార్ తెలిపారు. శనివారం మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి మత విద్వేషాలతో, ధనబలంతో ఎలాగైనా గెలవాలని చేసిన కుట్రలను ప్రజలు గట్టిగా తిప్పికొట్టి బుద్ది చెప్పారన్నారు. కార్యకర్తలు పడిన కష్టమే కర్ణాటకలో కాంగ్రెస్‌కు విజయం దక్కిందని తెలిపారు. ఇదంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వల్లనే సాధ్యమైందని కర్ణాటక ఫలితాల మాదిరిగానే తెలంగాణలో మార్పు కోసం ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారాని దేశవ్యాప్తంగా జోడోయాత్ర ఫలితంగా త్వరలోనే తుఫాన్ రాబోతుందని దేశంతో పాటు తెలంగాణ ఎన్నికల్లో కాం గ్రెస్ భారీ విజయం సాధించి ఆధికారం చేపడుతుందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో నియంతల్లగా పాలన చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



జెకెఎఐషోటోకాన్ కరాటే అసోసియేషన్ మెట్‌పల్లి మండల ప్రధాన శిక్షకులు వంశీనాయుడు మాస్టర్ ఆధ్వర్యంలో పట్టణంలో అంతర్జాతీయ ప్రపంచ కరాటే దినోత్సవం సందర్భంగా శనివారం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 50మంది కరాటే విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో వేడుక నిర్వహించి విద్యార్థులకు కేక్ పంపిణీ చేశారు. ఈస ందర్భంగా జిల్లా ప్రధాన శిక్షకులు మాట్లాడుతూ కరాటే గురించి వివరిస్తూ ప్రపంచ స్థాయిలో కరాటే విద్య ప్రాచుర్యం పొంది, ప్రఖ్యాతి గాంచిన కళగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీన్‌కుమార్, మెట్‌పల్లి మండల ప్రదాన శిక్షకుడు వంశీనాయుడు, శివ, సురేంధర్, కరాటే విద్యార్తులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ తండాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణతో కలిసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణలకు గిరిజన సాంప్రదాయంలో తండా వాసులు స్వాగతం పలికారు. అనంతరం తండాలో నిర్వహించిన బోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్‌కి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ పకబడ్బందిగా ప్రణాళికలు అమలు చేసి గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారాని తెలిపారు. అంతేగాకుండా బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్న బంజారా భవన్ నిర్మాణం బంజరాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బంజరా మహిళలతో కలిసి ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులు బంజారా సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కల్వకుంట్ల సంజయ్, ఎంపిపి జాజాల భీమేశ్వరిజగన్‌రావు, జడ్పిటిసి కంఠం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ జెన్నిభాయ్, ఎంపిడిఓ కట్కం ప్రభు, పంచాయితీ కార్యదర్శి సరిత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు, తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు డబ్బులను ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



వడ్ల కొనుగోలు డబ్బులను ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని జాతీయ రహదారిపై రైతులతో కలిసి కా ంగ్రెస్ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుండి వడ్ల ధాన్యం కొనుగోలు చేసి దాదాపు నెలరోజులు గడుస్తున్నా ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమని ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయుటకు డబ్బులు లేక వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్ళి అధిక డబ్బు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరించడం వల్ల రైతులు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే క్వింటాల్‌కు ఐదు నుంచి పది కిలోలు కటింగ్ చేసిన ప్రభుత్వం ఇప్పుడు డబ్బులు కూడా లేట్ చేయడం వల్ల ఇంకా ఇబ్బందులకు గురవుతున్నారాని తెలిపారు. ప్రభుత్వాలు వ్యవసాయానికి సబ్సిడి ఇచ్చి ప్రోత్సాహించాలని డిమాండ్ చేశారు. అలాగె కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఋణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కొమొరెడ్డి లింగారెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, క్రాంతి కుమార్, సంతోష్‌రెడ్డి, అందె మారుతి, తుమ్మల్ల రాంప్రసాద్, సురేంధర్‌రెడ్డి, జెట్టి లక్ష్మణ్, ముఖీం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా

**-టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఉపాధ్యాయ కుటుంబాలకు టిఎస్ యుటిఎఫ్ చేపట్టిన కుటుంబ సంక్షేమ నిధి భరోసానిస్తుందని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ తెలిపారు. కుటుంబ సంక్షేమ నిధి సభ్యత్వంలో భాగంగా శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొలుగు నరేష్, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా సభ్యులు కొండ్ర అనిల్, జిల్లా సీనియర్ నాయకులు పబ్బ అనిల్, మండల కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిరంజన్‌గౌడ్, బబ్బురి రాజేంధర్, తిట్ల లక్ష్మినారాయణ, రాజేంధర్, తిట్ల లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## టోల్‌గేట్ వద్ద ఇష్టారాజ్యంగా లారీల పార్కింగ్

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కన్నాల టోల్‌గేట్ వద్ద సాయంత్రం వేళల్లో ప్రతీ రోజూ లారీలను ఇష్టారాజ్యం పార్కింగ్ చేస్తున్నారు. నడిరోడ్డుపై లారీలను నిలిపి డ్రైవర్లు కాలక్షేపం చేస్తున్నారు. నడిరోడ్డుపై లారీలు నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. టోల్‌గేట్‌కు రెండు వైపులా వచ్చి పోయే వాహనాలకు ఈ లారీల పార్కింగ్ ఇబ్బందికరంగా మారింది. గంటల తరబడి లారీల పార్కింగ్ యథేచ్ఛగా రోడ్లపై ఉండటంతో అనుకోని ప్రమాదాలకు కూడా ఆస్కారం ఏర్పడుతుంది. ఈ విషయంలో పోలీసులు, టోల్ గేట్ యాజమాన్యం దృష్టి సారించాల్సిన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్‌పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా ముద్రించిన పోస్టర్లను, మాస పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర భంగా సీనియర్ సిటిజన్స్‌కు విశిష్ట సేవలు అందించిన జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్, మెట్‌ఫల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, ఉపాధ్యక్షుడు ఎండి సైఫోద్దిన్‌లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వయో వృద్ధుల సంరక్షణ చట్టానిన పట్టించుకోకుండా ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ పకడ్బంది చర్యలు చేపట్టారాని తెలిపారు. ఇటీవల సీనియర్ సిటిజన్స్‌కు భరోసా కల్పించేందుకు సంరక్షణ చట్టం 2007, నియామావళి 2011లో సిఎం చొరవతో పలు కీలక సవరణలు ప్రభుత్వం చేసిందన్నారు. సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరుపున వృద్ధాశ్రమ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వయోధికులకు అత్యదిక అసరా పెన్షన్లు అందించిన ఘనత కోరుట్ల ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో జగిత్యాల జిల్లా నెంబర్ వన్‌గా నిలిచిందని, అందుకు కారకులైన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, అర్డీఒలు మాధురి, వినోద్‌కుమార్‌లను తమ సంఘం తరుపున అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పిసి హన్మంత్, ఎండి యాకుబ్, కోశాధికారి వి.ప్రకాష్, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు శివానందం, రాజ్‌మోహన్, జిల్లా, డివిజన్ మండలాల ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహాత్య

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ధర్పల్లి ధర్మ రాజు (26) అను వ్యక్తి మనస్థాపంతో తన ఇంట్లో ఉరివేసుకుని శనివారం ఆత్మహాత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... మృతుడు ధర్మరాజుకు మూడు సం.ల క్రితం కావ్యతో వివాహం కాగా ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. గత కొన్ని రోజుల నుండి ఇంట్లో భార్యభర్తల మధ్య చిన్నచిన్న గొడవలు జరగగా ఈనెల 16న కావ్య తన బంధువుల ఇంటికి వెళ్ళగా ధర్మరాజు కలత చెంది శనివారం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత మ్రహాత్యకు పాల్పడ్డాడు. కాగా మృతుడి తండ్రి ధర్పల్లి పెద్దగంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మల్లాపూర్ ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్ హాయంలోనే మంథని పట్టణం అభివృద్ధి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణం కాంగ్రెస్ హాయంలోనే అన్నివిధాలుగా అభివృద్ధి సాధించిందని బిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో దోపిడికి గురైందని కాం గ్రెస్ నాయకులు జంజర్ల శేఖర్, ఎరుకల ప్రవీణ్ ఆరోపించారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని పట్టణంలో కాంగ్రెస్ పాలనలో అబివృద్ధిలో ముందుకు సాగిందని దీనికోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉన్న కొదిపాటి బస్‌డిపోల్లో మంథనికి బస్‌డిపో తీసుకవచ్చింది దివంగత నాయకులు శ్రీపాదరావు అని వారు గుర్తు చేశారు. అదేవిదంగా సంగీతపాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యే ్య శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్న సమయంలో మంథని పట్టణాన్ని ముందుచూపుతో మున్సిపాలిటి కాకుండా చూసి మేజర్ గ్రామపంచాయతీగా ఉంచి అనేక అభివృద్ధి పనులు చేశాడన్నారు. మున్సిపాలిటిగా ఏర్పడితే అనేకవిధంగాలు టాక్సిలపేరుతో ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అదేవిధంగా ఉపాధిహామి పథకం పోతుందని భావించి మేజర్ గ్రామపంచాతీగా ఉంచారన్నారు. అదేవిధంగా బొక్కలవాగుపైన కోట్లాది రూపాయలతో కరకట్ట నిర్మాణం చేసిన ఘనత తమ నాయకునికు దక్కుతుందన్నారు. అనాడు బొక్కలవాగుపైన కరకట్ట నిర్మాణం చేయకుంటే గత సంవత్సరం వచ్చిన వరదలకు మంథని పట్టణం నీటిమునిగి తీవ్రంగా నష్టపోయేవారని వారన్నారు. పాతపెట్రోల్ బంక్ నుండి బస్‌డిపో వరకు డబల్‌రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్ అదేవిధంగా బొక్కలవాగుపైన వంతెన మొదలైన ఎన్నో కాంగ్రెస్ హాయంలోనే జరిగిందన్నారు. మంథని పట్టణంలో రోడ్డువెడల్పు కార్యక్రమం కింద ఇండ్లుకోల్పోయిన వారికి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నష్టపరిహారం చెల్లించి ఘనత తమ నాయకుడు శ్రీధర్‌బాబుకే దక్కుతుందన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు రూ.30కోట్లతో అనేక అభివృద్ధి పనులు మంథని పట్టణానికి మంజూరు చేయించగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని పూర్తి చేసిందన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటిలో విచ్చలవిడిగా అక్రమనిర్మాణాలు, ప్రతి నిర్మాణానికి వెలకట్టి వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. మంథని అంబేడ్కర్ నగర్‌లోని దళితులకు ఎంతమందికి డబల్‌బెడ్‌రూంలు ఇచ్చారో తేలా ్చలన్నారు. మంథని పట్టణంలో ఉపాధి:హామికూలీలకు ఇంతవరకు ఎందుకు న్యాయం చేయలేదన్నారు. మున్సిపల్ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని వారు కాంగ్రెస్ పార్టీని విమర్శించటం సిగ్గుచేటన్నారు. మంథని పట్టణం అభివృద్ధిపైన బహిరంగ చర్చకు రావాలని వారు అన్నారు. ఈ సమావేశంలో కాం గ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సత్యం, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, ఐలి శ్రీనివాస్, భండారి ప్రసాద్, పెంటరి రాజు, దొరగోర్ల శ్రీనివాస్, పెరుగు తేజ, ఎజాజ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఎరుకల రమేశ్, పోగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి జిల్లా వ్యవసాయ అధికారి

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని విత్తన విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి డి. ఆదిరెడ్డి శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన డీలర్లు తప్పని సరిగా ధరల పట్టిక పెట్టాలని విత్తనాలు అమ్మిన రైతులకు రశీదు ఇవ్వాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇతర జిల్లాల వారికి పత్తివిత్తనాలు విక్రయించకూడదని నాణ్యమైనవి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. తప్పనిసరిగా విత్తనాలు కొన్న తరువాత రశీదు తీసుకోవాలన్నారు. మండలానికి సరిపడ పత్తివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఏలాంటి అపోహాలకు లోను కావద్దని ఇతర జిల్లాలకు వెళ్లి పత్తిప్యాకెట్లను కొనుగోలు చేయవద్దని ఆయన సూచించారు. రైతులు తగినంత వర్షపాతం నమోదైన తరువాతనే పత్తివిత్తనాలు వేసుకోవాలని పొడిదుక్కిలో పత్తివిత్తనాలు వేయకూడదన్నారు. మొదటి వర్షానికి భూమిలోని వేడి పోతుందని రెండవ వర్షానికి నాగలి సాలుకు తేమ అంటినపుడు మాత్రమే రైతులు విత్తనాలు విత్తుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి. అనూషతో పాటు మండల డీలర్లు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మోడల్ పాఠశాల విద్యార్థులు

కోనరావుపేట,ప్రభాతవార్త





కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను మోడల్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు.శనివారం మోడల్ పాఠశాల విద్యార్థులకు నిత్య జీవితంలో పోలీస్‌లు నిర్వహించే విధులు, వారి సేవల పై విద్యార్థులు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్‌స్టేషన్ లోపల, అవరణ, పరిసరాలను పరిశీలిం చారు. పోలీస్‌ల విధుల్లో భాగంగా వారు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, రిసెప్షన్,స్టేషన్ రైటర్, విహెచ్‌ఎఫ్ సెట్, టెలికాన్ఫ రెన్స్,ఆన్‌లైన్ ఎఫ్‌ఐఆర్,పార్శ్ల మ్యాప్, ఆయుధాలు భద్రపరుచు రూం,9 ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాల పని తీరు గురించి,టీఎస్ కాఫ్ ఆందులో ఉన్న ఫ్యూచర్స్ గురించి, సీసీ కెమెరా కమాండ్ కంట్రోల్ రూం, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గుర్తించి పూర్తిగా వివరించారు.మైనర్ డ్రైవింగ్ చేవద్దని, మోటార్ వాహనాల చట్టాలు, వివిధ రకాల బందోస్తు గురించి, పోగుట్టుకున్న ఫోన్ సీఈఈఐఆర్ ఆప్లికేషన్ ద్వారా దొరికే విధానం వివిధ కరల గురించి విద్యార్థి,విద్యార్థులకు వివరించారు. వారి వెంట ఏఎస్సైలు శ్రీనివాస్‌రెడ్డి,రఘుపతి, కానిస్టేబుల్‌లు సత్యం, ఇమ్రాన్,శ్రీధర్,మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారివై.తిరుపతి రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 21న బుధవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ్ కుమార్ వి ఏజెన్సీ రిక్రూటర్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫసర్ ఎల్‌ఐసి ఆఫ్ ఇండియా పెద్దపల్లిలో గల 25 ఆర్‌సిఎ పోస్టులకు గాను 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులకు పూర్తి సమాచారం, సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఈ నెల 21న ఉదయం 11గంటలకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని, 25 ఆర్‌సిఎ పోస్టులకు పదవ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారు పెద్దపల్లి జిల్లాలో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8958336947, 9502642441లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.




# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో శనివారం పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో గ్రామంలోని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థికసహాయం అందచేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు లబ్దిదారులు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, చేవుల మల్లేశం, రవీందర్‌రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, నర్సింలు, రాజు, షాదుల్, లింగం, దుర్గయ్య, ఎల్లంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్‌పై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:




తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు గంభీరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పోలీస్టేషన్ నిర్వహనపై అవగాహన కల్పించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలోజి, రిసెప్షన్, రైటర్, విహెచ్‌ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్‌ఐఆర్, ఆయుధాలు భద్రపరుచు గది, టీఎస్ కాప్ అందులోని ఫ్యూచర్స్‌లపై అవగాహన కల్పించారు. సీసీ కెమరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమరాల వలన కలిగే ప్రయోజనాలు, వివిధ రకాల బందోబస్తు, పొగొట్టుకున్న ఫోన్ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా దొరికే విధానం ఫింగర్ ప్రింట్ డివైస్, డ్రంక్ ఆండ్ డ్రైవ్ మిషన్ విధానం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్స్ పర్శరాములు, రమేష్‌లతో పాటు పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని సర్పంచ్‌కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని నేతికుంటపల్లికి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతూ రైతులు శనివారం గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులుకు వినతిపత్రం అందచేశారు. ముందుగా ఐఎస్‌వో ఆవార్డు అందుకున్న సర్పంచ్‌ను రైతులు సన్మానించి అనంతరం వినతిపత్రం సమర్పించారు. రోడ్డు చెడిపోయి నడువలేని పరిస్థితి నెలకొనివుందని తాత్కాలికంగా దారిపొడువునా మొరం వేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నీట్ -2023 ఫలితాల్లో అల్ఫోర్స్ అఖండ విజయం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** నీట్ -2023 ఫలితాల్లో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అఖండ విజయం సాధించారు. నాణ్యమైన విద్యలో సంచనాలు సృష్టించవచ్చని సమాజంలో ఉత్తమంగా ఉండవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లకు అర్హత సాధించిన శుభసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభలో డా.వి.నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం నీట్ -2023 ఫలితాల్లో అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్‌కు చెందిన జీ.ఒసతోషిని 619 మార్కులు, డీ.హస్వితారెడ్డి 588 మార్కులు, సబిహా 558 మార్కులు, ప్రతిప్ కుందియా చక్రారాజ్ 530 మార్కులు, శికారిచందన 527 మార్కులు, పీ.సాయి విఘ్నేష్‌రెడ్డి 515 మార్కులు, కే.ఫని 505 మార్కులు, కే.శ్రీనీ, కే.శశివర్ధన్, డీ.జాహ్నవి, ఎన్.నితిక మార్కులు సాధించగా అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ విద్యార్థులైన డీ.ఆదిత్య చంద్రకాంత్‌రెడ్డి 615 మార్కులు. టీ.దీపిక 571 మార్కులు, ఎస్.సాయిసదిష్న 570 మార్కులు, సీహెచ్. శ్రీవేద్రాచిత 527 మార్కులు, వి.షైలేష్‌కుమార్ 513 మార్కులు, పీ.శశాంక్ మంచి మార్కులు సాధించారు. అదేవిధంగా అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ నుండి



దీరజ్‌కుమార్ 610 మార్కులు, ఈ.ఆశ్రీత్, ఆల్ఫోర్స్ గురుకుల విద్యాలయం విద్యార్థులైన రాహుల్ 502 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని రెట్టింపు చేశారని తెలిపారు. అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని స్ఫూర్తిదాయకమైన ఫలితాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.

# క్రీడాంశాల ప్రవేశాలకు పరీక్షల నిర్వహణ విజయవంతం

**- కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023లో భాగంగా 2వ రోజు క్రికెట్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, 100 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్ క్రీడాంశాలలో ప్రవేశ పరీక్షలను నిర్వహించామని కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ తెలిపారు. బిపిఇడి రెండు సంవత్సరల కోర్సులో ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 280 మంది అభ్యర్థులకు గాను 135 అభ్యర్థులు హాజరయ్యారని, అలాగే యూజి డిపిఇడి 2 సంవత్సరాల కోర్సులో ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 143 మంది అభ్యర్థులకు గాను 75 మంద హాజరయ్యారని, 213 మంది గైర్హాజరయ్యారని అన్నారు. ఉదయం 6 గంటల నుండి 11:30 గంటల వరకు జరుగుతన్న ఈ ప్రవేశ పరీక్షలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల సందర్శించి వివిధ క్రీడాంశాలలో పాల్గొంటున్న వారిని పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించారని తెలిపారు. వ్యాయామ విద్యకు జరిగే ఈ ప్రవేశ పరీక్షలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్, ఆచార్య జె.ప్రభాకర్‌రావు, డాక్టర్ వి.రమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్, పి.డి.విజయ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.ప్రసాద్, కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్‌రావు, పిడి హరిరాం, అథ్లెటిక్ అసోసియేషన్ బాధ్యులు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

## తెలంగాణలో అనేక నూతన సంక్షేమ పథకాలు

## తెలంగాణ ప్రజల సంతోషమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో శనివారం గిరిజన ఉత్సవంలో భాగంగా బీర్‌పూర్ మండల చిత్రవేని గూడెం,చిన్న కొల్వాయి,కందెనకుంట గ్రామాలలో గిరిజన ఉత్సవాల్లో పాల్గొని,శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పించి,చిత్ర వేణి గూడెంలో రూ.15.60 లక్షలతో నిర్మించిన కొమురంభీం ఆదివాసి భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఆలోచనలుతో పుట్టినదే కళ్యాణలక్ష్మి పథకం,ఇతర సంక్షేమ పథకాలు పురుడు పోసుకున్నాయన్నారు.ఎస్సీ,ఎస్టీలకు రూ.50వేలతో ప్రారంభించి అన్ని వర్గాలకు నేడు కళ్యాణలక్ష్మి అమలు చేశామని,మాతాశిశుల కోసం నూతన ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ప్రారంభించుకున్నామని,ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి,ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్య భోధన,రైతులకు రైతుబంధు ఒకవరంలా మారిందని అన్నారు.

**అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి...:** తండాలకు నేడు మిషన్‌భగీరథ కార్యక్రమంలో భాగంగా మంచినీరు సౌకర్యం అందిస్తున్నామని,పోడు భూముల పట్టధారులకు రైతుబంధు వర్తింపచేస్తున్నామని,ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లలో రూ.43,936.32 కోట్లను ఖర్చు చేసిందన్నారు.ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం టి ప్రైడ్ పథకాన్ని అమలులోకి తెచ్చిందన్నారు.గిరిజనుల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోందని,ఇందుకోసం 2014 నుంచి మే 2023 వరకు రూ.192 కోట్లను ఖర్చు చేసిందన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 82 వేల చదరపు అడుగుల



విస్తీర్ణంలో,రూ.21.50 కోట్లతో కుమరం బీమ్ ఆదివాసీ భవన్ నిర్మించి,ప్రారంభించారన్నారు.61,544 చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ.21.71 కోట్లతో సేవాలాల్ బంజారా భవన్‌ను కూడా పూర్తి చేసి,ప్రారంభోత్సవం చేసిందన్నారు.సంత్ సేవాలాల్ జయంతి,కుమరంభీం జయంతి,వర్ధంతులు,బౌరాపూర్ జాతర,జంగుబాయి జాతర,నాచారం జాతరలకు ప్రభుత్వం ప్రతిఏటా నిధులు విడుదల చేస్తూ,అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సైతం బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి,భూమిపూజ చేసుకున్నామని నిధులు మంజూరు చేశామని అన్నారు.



# భగవతిలో ఫాదర్స్‌డే వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సర ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక భగవతి పాఠశాలలో ముందస్తు ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మిల ఆధ్వర్యంలో దీప ప్రజ్వాలనతో ప్రారంభించగా, విద్యార్థులు తమ తమ, కరతాళ ధ్వనుల మధ్య భగవతి పాఠశాలలకు తండ్రిగా రమణారావుని వేదికపైకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్ధుఉల నృత్యగానాలతో తండ్రి యొక్క విశిష్టతను తెలియజేశారు. చిన్నారులు చిన్ని చిన్న మాటలతో నాన్న గురించి ఎంతో ప్రేమతో తమ భావాలను వ్యక్తం చేయగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తమ సందేహాలను అందజేశారు. పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని వారికెవరు సాటి రారని, మన భారతీయ సమాజంలో కుటుంబ వ్యవస్థకున్న విలువలను కాపాడడం అందరి కర్తవ్యం అని తెలియజేశారు. మన పురాణేతిహాసాలలో శ్రీరాముడు, భీష్ముడు, శ్రవణుడు, పూరురుడి యొక్క పాత్రలు తండ్రి యొక్క విశిష్టతను తెలియజేస్తాయని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో

# ఘనంగా పితృ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పితృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా 1వ తరగతి నుండి మూడవ తరగతి వరకు గల విద్యార్థుల తండ్రులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడలలో భాగంగా విద్యార్థుల తండ్రులకు రిలే రేస్, బాస్కెట్ బాల్, బాటిల్ ఫ్లిప్, పింగ్ పాంగ్ బాల్‌లను నిర్వహించారు. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ, వ్యాపార కార్యక్రమాలలో తీరికలేకుండా ఉండే విద్యార్థుల తండ్రులు క్రీడలలో పాల్గొనడం చాలా సంతోషమని తెలిపారు. అందరూ విద్యార్థుల తండ్రులకు పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెతాహ, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు హరిప్రియ, రబీంద్ర పాత్రో, రాము, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:** కొంత మంది బీఆర్ఎస్ నాయకులు బీజేపీ నియోజకవర్గ రాష్ట్ర నాయకులపై విమర్శలు చేయడం మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని బీజేపీ నాయకులు యూసుఫ్‌నగర సర్పంచ్ తుక్కారాంగౌడ్, బీజేపీ ఎసీ్స మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్,మండలాధ్యక్షుడు పంచిరి విజయ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్లలోని తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలు తీర్చడానికి కృషి చేయాలని, నాయకుల మెప్పు కోసం మా పార్టీ నాయకులను దూషించినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. డబుల్‌బెడ్ రూంలు, దళితులకు 3ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, దళితబందు, కేజీ టూ పీజీ ఉచిత విద్య ఇలాంటి వాగ్దానాలను బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిన్నెల అశోక్, బత్తుల శ్రీనివాస్, రాజేందర్, రాజేష్, ఓంప్రకాష్, తిరుమల్, గంగాధర్, రాజు, శశి తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ

- రోడ్డు నిర్మాణంలో క్వాలిటీ..? విజిలెన్స్ అధికారులు పరిశీలించాలని డిమాండ్
- కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావద్దు
- ఆందోళనకు సిద్ధమంటున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి... ఏ చిన్న పని చేసిన అందులో అవినీతి సగభాగం ఖచ్చితంగా ఉంటుందన్న అభియోగాలు ఉంటాయి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ఫైవ్ ఇంక్లయిన్ చౌరస్తా వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డు నిర్మాణం పూర్తిగా నాణ్యత లోపించిందన్న అభియోగాలు సర్వాత్రా వినిపిస్తున్న పనులతో పట్టణంలోని ఈ ప్రధాన రోడ్డు పనులు ప్రారంభం జరిగి చాలా కాలం అవుతుంది. అనేక ప్రతిపాదనలు పరిశీలించి, సమాలోచనలు చేసి, ఈ రోడ్డు నిర్మాణం సింగరేణి సంస్థ వారు చేపట్టాలని అప్పట్లో ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో సక్సెస్ కావడంతో ఇక ఈ రోడ్డు నిర్మాణం పనులు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వారు సగం, సింగరేణి కాలరీస్ సంస్థ వారు సగం నిధులు కేటాయించాలని నిర్ణయించారు. పది కోట్ల రూపాయల భారీ నిధులతో దాదాపుగా నాలుగు కిలోమీటర్ల దూరం ఉండే ఈ రోడ్డు నిర్మాణం మున్సిపల్ కార్యాలయం ముందు చౌరస్తా నుంచి ఫైవ్ ఇంక్లయిన్ చౌరస్తా వరకు వంద ఫీట్ల వెడల్పుతో నాసిరకం గాకుండా మేలైన మెటల్‌తో మంచి పనులు చేయడానికి క్వాలిటీలో ఏ విధమైన రాజీపడవద్దని మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇక అప్పటి నుంచి రాజకీయాలు మొదలయ్యాయి. వంద ఫీట్లను ఎనభై ఫీట్లకు కుదించారు. ఆ తరువాత ఇక స్థానిక ప్రజాప్రతినిధి చొరవ తీసుకొని ముందు మున్సిపల్ కార్పొరేషన్ వారితో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి అటు, ఇటు రెండు భాగాలుగా విభజించి నిర్మాణం ప్రారంభించారు. అయితే మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభించి కూడా కాంట్రాక్టర్ ఇష్టమైన పద్ధతిలో పని చేశారు. నియమ, నిబంధనలు లేకుండా నాణ్యత పూర్తిగా లోపించిన విధానాలతో పనులు నిర్వహించారని రోడ్డు నిర్మాణం పనులు షరతలును పక్కన పెట్టి చేసిన ఈ పనుల నాణ్యతను పరిశీలించి ఫైనల్ బిల్లు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రామగుండం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణం నడిబొడ్డున నిర్మాణం చేస్తున్న ఈ రోడ్డు పనులపై నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు. నాణ్యత లోపాలు గుర్తించాలని, అవసరమైతే ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాని ఆయన హెచ్చరించారు. కొన్ని చోట్ల రోడు నిర్మాణం పూర్తిగా నలభై ఫీట్ల రోడ్డు నిర్మాణం జరగలేదని, ఇదంతా క్వాలిటీ అధికారుల సమోంలో వెడల్పు లెక్కలు కూడా తేలాలని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధానం దుర్వినియోగం కాకుండా మున్సిపల్ కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యత పరిణామాలు పరిశీలించాలని క్వాలిటీ విభాగం అధికారులతో పరిశీలించాలని రోడ్డు నిర్మాణం జరిగాక డ్రైనేజీ కుండీలపైన ఉండటం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇదిలా ఉండగా కమీషనర్ క్వాలిటీ విభాగం అధికారులతోపరిశీలించాలని కోరినట్లు తెలుస్తుంది.

# ప్రజల చెంతకే పోలీస్ సేవలు

- గ్రామ స్థాయిలో సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం
- మొబైల్ ఠాణాకు విశేష స్పందన - చందుర్తి సీఐ కిరణ్‌కుమార్




**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజల చెంతకే పోలీస్‌ల సేవలను విస్తరించడమే మొబైల్ ఠాణా లక్ష్యమని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మొబైల్ ఠాణా అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చి, వారి సమస్యల గోడును పోలీస్ అధికారుల ముందు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌ల సేవలను చేరువ చేయడంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. అదేవిధంగా కొన్ని సమస్యలు స్టేషన్‌కు వచ్చి చెప్పుకోలేని సమస్యలను నేరుగా మొబైల్ ఠాణాలో నిర్భయంగా పోలీస్‌ల ఎదుట చెప్పుకోవచ్చని అన్నారు. ఉదయం నుంచి ప్రారంభమైనా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో పాటు వారి సమస్యలను ఏకరవు పెట్టారని అన్నారు. ప్రజల నుంచి ఐదు ఫిర్యాదులు రాగా, అందులో ఒక సమస్యను స్థానికంగా పరిష్కరించడం జరిగిందన్నారు. మిగితా ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ తగదాలను కోర్టులో పరిష్కరించుకోవాలన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలోని ఒక గ్రామంలో ప్రతి నెల ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణలో కాంట్రాక్టు కార్మికులు ఆకలి కేకలు



- నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించని అసమర్థ ప్రభుత్వం
- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణలో కాంట్రాక్టు కార్మికులు ఆకలి కేకలు పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నిరాహార దీక్ష రెండవ రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 7 నెలల నుంచి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, దీంతో వారి కుటుంబాలను వెల్లదీయలేక దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని అన్నారు. కింగ్ సన్ ఏజెన్సీ కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఒకవైపు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్న కాంట్రాక్టు కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులు జీవో ప్రకారం 15,600 రూపాయల వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ కేవలం 10,600 రూపాయల మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నాడని ఆరోపించారు. కోట్లాది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించలేని అసమర్థ పాలనను ముఖ్యమంత్రి కెసిఆర్ కొనసాగిస్తున్నారని విమర్శించారు. 7 నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఒక పక్క నిత్య సరుకులు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కొనలేని పరిస్థితులు మరో పక్క స్కూల్ ప్రారంభం అయ్యి పిల్లలకు పుస్తకాలు తీసుకోలేని దుస్థితిని కాంట్రాక్టు కార్మికులు అనుభవిస్తున్నారని అన్నారు. వేతనాల విషయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా కొన్ని నెలలు ఇలానే వేతనాలు ఇవ్వకపోతే కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతాయని, ఇప్పటికైనా పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం కార్యదర్శి బుద్దుల రమేష్, నాయకులు, కాంట్రాక్టు కార్మికులు జక్కుల రాకేష్, రాజు, రాజ్‌కుమార్, సతీష్, శ్రీనివాస్, నాగేందర్, పద్మ, ఉమ, ఫాతిమా, కల్యాణి, స్వప్న, స్వరూప, మానస, నాగమణి, స్వరూప, పద్మ, స్వప్న తదితరులున్నారు.

# మన జిల్లా రాష్ట్రంలో అగ్రగామి నిలుస్తుందన్నారు

- జిడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలుస్తుందని జిడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పుట్టిన బిడ్డ నుండి వృద్దుల వరకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వాలు పెన్షన్ 200 నుండి 2000 వరకు ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే అన్ని రంగాలలో అగ్రస్దానంలో నిలువడం జరుగుతుందని అన్నారు. కాళేశ్వరం జలాలతో మన జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య,బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, చందర్తి మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యా శాఖ ఉపాధ్యాయ సంఘాలతో అనుసంధాన సమావేశం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి అధ్యక్షతన జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో అనుసంధాన సమావేశాన్ని పెద్దపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20న నిర్వహించి విద్యా దినోత్సవాన్ని జిల్లా సంఘ బాధ్యులందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంపల్లి లక్ష్మణ్, గద్దె శ్రీనివాస్ జిల్లాలోని విద్యా రంగ ఉపాధ్యాయ సమస్యలు జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యంగా గత విద్యా సంవత్సరం జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు అస్తవ్యస్తంగా జరిగిందని, ఈ విద్యా సంవత్సరం ఎటువంటి పొరపాట్లకు తావీయకుండా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా చేయాలని కోరారు. జిల్లాలోని విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, రెండు జతల ఏక రూప దుస్తులు, సకాలంలో ఇవ్వాలని అన్నారు. సమస్యలపై స్పందించిన డిఇఓ తమ పరిదిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ తరుపున అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్, టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయ సంఘం బాధ్యులున్నారు.

## కార్మికుల సౌకర్యాల పట్ల

# యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి త్రి మెయిన్ స్టోర్స్ కార్మికులకు గత వారం రోజులుగా నీటి పైపు లైన్ పగిలిపోయి సరఫరా నిలిచిపోయి తాగునీరు, కాలకృత్యాలు తీర్చుకునేందుకు కావాల్సిన నీరు సరఫరా కాక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, యాజమాన్యం బేస్ వర్క్‌షాప్, పిఓ ఆఫీస్ తరలించిన తరువాత ఉన్న కార్మికులకు సౌకర్యాలు కల్పించే విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఓసిపి 3 స్టోర్స్‌ను ఆయన సందర్శించి, కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన తరువాత మంచినీరు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాల్సిన కనీస బాధ్యత యాజమాన్యం విస్మరించడం శోచనీయమని, వెంటనే నీటి సరఫరా ఏర్పాట్లను చేయాలని యాజమాన్యాన్ని కోరారు. అంతేగాకుండా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కోట్లాది విలువైన కంపెనీసంబంధించిన మెటీరియల్ కొత్త సో్టర్‌కు తరలించకపోవడం యాజమాన్యం బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుందని, భారీ వర్షాలు కనుక స్టార్ట్ అయితే వరదలు బేస్ వర్క్‌షాప్, స్టోర్ కార్మికులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఎన్నో సంవత్సరాలుగా వీటి తరలింపు తప్పదని తెలిసినా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లను యాజమాన్యం తొందరగా చేపట్టకపోవడం ప్రణాళిక లోపమని, వెంటనే చర్యలు తీసుకొని కార్మికులకు అసౌకర్యం కలగకుండా కంపెనీ సంపద రక్షించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు ఐ.సత్యం, ఏరియా కార్యదర్శి బాలయ్య, ప్రాజెక్ట్ కార్యదర్శి రవీందర్, స్టోర్స్ బాధ్యులు శంకర్ తదితరులున్నారు.



# నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాల ఏర్పాటు

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు సాయం అందించిన వారిని ఘనంగా సత్కరించిన పోలీసులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** నేర నియంత్రణ కోసం, గ్రామ సంరక్షణ కోసం, తమ భాగస్వామ్యంతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామ ప్రజలు, ఈ మేరకు శుక్రవారం రాత్రి గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 4 సీసీ కెమెరాలను ఎస్ఐ లక్ష్మారెడ్డితో కలిసి రూరల్ సీఐ ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, 24 గంటలు సీసీ కెమెరాలు నిఘానేత్రంగా వ్యవహరిస్తాయని, దొంగతనాలు నివారించ వచ్చని తెలిపారు. యువత అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా నియంత్రించవచ్చన్నారు. సీసీ కెమెరాలపై అవగాహన పెంచిన ఎస్ఐ లక్ష్మారెడ్డిని, పోలీసు సిబ్బందిని అభినందించారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచ్ శివజ్యోతి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండెపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు హైమాస్ లైట్లను శుక్రవారం రాత్రి ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచ్ గణప శివజ్యోతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఉపసర్పంచ్ ధర్మారెడ్డి, నాగరాజు, వార్డు సభ్యులు నక్క బబిత, పన్యాల లత, దుబ్బాక లత, పసుల శేఖర్‌బాబు, పెద్ది రఘు, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, గుర్రం కిషన్‌గౌడ్, పెద్ది రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా చందుర్తి మండలం దేవునితండా గ్రామంలో పాఠశాలనందు ప్రాథమిక పాఠశాలలో పదమూడు సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర రమేష్‌ను ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, ఉపాధ్యాయులు అందరూ అంకిత భావంతో పనిచేసి విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, ఎంపిడిఓ రవీంద్ర, గ్రామ సర్పంచ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రాధిక, ఎస్ఎంసి చైర్మన్ తిరుపతి, తెరాస నాయకులు మ్యాకల ఎల్లయ్య, గబ్బర్‌సింగ్, ఛత్రులాల్, సరిలాల్, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.


## స్వగ్రామం చేరిన మృతదేహం

**- రోదిస్తున్న కుటుంబ సభ్యులు**

**వేములవాడ, ప్రభాతవార్త :** ఉన్న ఊరిలో ఉపాధిలేక బ్రతుకు దెరువు కోసం కువైట్ వెళ్లిన దూలం రఘు అనే యువకుడు వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతదేహం శనివారం ఉదయం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహం వేములవాడ రావడానికి కృషిచేసిన గల్ఫ్ తెలంగాణ కార్మికుల సమితి అధ్యక్షుడు చింతలతానం ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఉతుకం తిరుపతి, తడుక సతీష్, చింతలతానం లక్ష్మిరాజం మృతుని కంపెనీ, ఇండియా ఎంబెసీ సహకారంతో కువైట్ నుండి మృతదేహాన్ని ఇండియాకు పంపించారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌లో మిత్రబృందం మిత్రుని మరణం తట్టుకోలేక శోకసంద్రంలో మునిగిపోయారు.



## కాల్వశ్రీరాంపూర్‌లో దొంగతనం





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని దొంగతనం జరిగింది. కాల్వశ్రీరాంపూర్ కు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ జనగామ మల్లేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి బెల్లంపల్లికి పోవడం జరిగింది. శనివారం బెల్లంపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ కు రాగ తన ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది. ఇంటిలో కెళ్లి చేసేసరికి పదివేల నగదుతో పాటు 40 వేలు విలువ చేసే ముప్పావుతులం బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు జనగామ మల్లేష్ తెలిపారు. ఈ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో దొంగలు తాళం వేసిన ఇంటిని కన్నేసి ఇంటిలో ఉన్న డబ్బులు బంగారం దూసుకెళుతున్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఇప్పటికే మూడు ఇళ్లలో ఇదే రీతిలో దొంగతనం జరిగింది. దొంగల విషయంలో స్థానిక పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.

## బీసీ రుణాలలో బోయ వాల్మీకి కులస్థులకు పెద్దపీట వేయాలి బోయ వాల్మీకి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం పెట్టిన బీసీ రుణాల లబ్ధిదారుల ఎంపికలో బోయ వాల్మీకి కులస్థులకు ఎక్కువ రుణాలు అందేలా ప్రభుత్వానికి నివేదించాలని శనివారం బోయ వాల్మీకి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ పెద్దపల్లి బీసీ వెల్ఫేర్ అధికారి జే.రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. భారత దేశంలో కులవృత్తి లేని కులమైన బోయ వాల్మీకి కులస్థులకు ఎక్కువ రుణాలు ఇవ్వడం వల్ల వాళ్లకు ప్రభుత్వం ఉపాధి కల్పించినట్లు ఉంటుందన్నారు. వీరి వెంట ముత్తకుల మల్లేశం,కుదుదుల నరేష్,భోగి సతీష్,భూకల సారయ్య,బలంతుల ఎల్లయ్య,భూమయ్య,గుజ్జుల శ్రీను,మహేందర్,రంగయ్య,శ్రీకాంత్‌లు ఉన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలి

**- ఎంపీపీ పడగల మానస**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా తంగళపల్లిలోని కేజీబీవీలో పదవతరగతి, పన్నెండవ తరగతి పూర్తిచేసిన విద్యార్థినులకు పై చదువుల కొరకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉన్నత అవకాశాలు, సదుపాయాలు, విద్య సౌకర్యాలు, కార్పోరేట్ విద్య, కంప్యూటర్, విద్య, గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఆత్మ రక్షణకై, ఆరోగ్య సంరక్షణ, ఉమెన్ ఎంపవర్‌మెంట్, మొదలగు అంశాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి రమేష్, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పడిగెల మానస, ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ పద్మ, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ హబ్ మిషన్ కోఆర్డినేటర్ రోజా, సఖి అడ్మినిస్ట్రేటర్ పద్మ, హోమియో వైద్య నిపుణులు దీప్తి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ రాజేందర్, కేసీబీవీ తంగళపల్లి పాఠశాల ప్రత్యేకాధికారిని శ్యామల, పాఠశాల బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ నక్సలైట్ల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

**వేములవాడ, ప్రభాతవార్త :** మాజీ నక్సలైట్ల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ పోలీసులు హెచ్చరించారు. వేములవాడ పట్టణంలో మాజీ నక్సలైట్లమని చెప్పుకుంటూ, భూవివాదాల్లో తలదూరుస్తూ, పంచాయతీలు చేస్తూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందికి గురిచేస్తున్న బొద్దు నారాయణ, జంగిటి బాబు అనే ఇద్దరు వ్యక్తులపై గతంలో కేసులు నమోదు అయ్యాయి అని తెలిపారు. అయినప్పటికీ వారు మారకుండా భూదందాలు చేస్తున్నారని, వీరికి భయపడి ఎవరూ దరఖాస్తు ఇవ్వనందున మంచి ప్రవర్తనకై ఆరు నెలలు ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా భూవివాద బాధితులు ఉంటే 8712656412 నెంబర్ ద్వారా డీఎస్పీ నాగేంద్రచారికి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

# మేడిపల్లి సత్యం గృహ నిర్బంధం



**రామడుగు ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్ట పరిహారం చెల్లించడంతో పాటు, వరిధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే విడుదల చేయాలని, రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో బయలు దేరుతున్న రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేసి మేడపల్లి సత్యంను గృహ నిర్బంధం చేశారు. అనంతరం మేడిపల్లి సత్యం ప్రభాతవార్త ప్రతినిది తో మాట్లాడుతూ మూడు నెలల క్రితం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొప్పదండి నియోజక వర్గంలోని రామడుగు మండలం రైతు వేదిక సాక్షిగా ఎకరానికి పదివేల రూపాయల పంట నష్ట పరిహారం ప్రకటించిన నేటి వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు.దాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వరిధాన్యం కొనుగోలు చేసి నెల రోజులు గడిచిన ఆడబ్బులు సైతం రైతుల ఖాతాలో జమ చేయడంలో మంత్రి గంగుల కమలాకర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మండిపడ్డారు. అకాల వర్షాల మూలంగా విపత్కర పరిస్థితుల్లో ఉన్న రైతాంగానికి ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పెట్టుబడి ఖర్చులు లేక నానా ఇబ్బందులు పడుతుంటే పంట నష్ట పరిహారంతో పాటు పంట కొనుగోలు డబ్బులను చెల్లించకపోవడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. రైతుల పక్షపాతిగా చెప్పుకునే ప్రభుత్వం 2018 ఎన్నికల్లో ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినప్పటికి నేటికి ఆ ఊస ఎత్తకపోవడం చూస్తే రైతుల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయిందని, ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పంట నష్ట పరిహారంతో పాటు వరిధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లక్ష రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, పురమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు జవ్వాజి హరీష్, బూర్గు గంగన్న, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, తోట కరుణాకర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రుద్ర మల్లేశం, పెద్ది శ్రీనివాస్, సహు ఉదయ్,కొల ప్రభాకర్, నిమ్మ వినోద్ రెడ్డి, బండారి ఆంజనేయులు, రామిడి శేఖర్, పురం మారుతి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు కూడా రాజకీయం చేస్తారా

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**




**గంగాధర ప్రభాతవార్త:**
అనుకొకుండా వచ్చే ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయం చేస్తారా అని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజేపి, కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాలలో వడగండ్లకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించారా, మీరు పాలించే రాష్ట్రాలలో నష్టపరిహారం ఇచ్చే సోయి లేదు కాని, నష్ట పరిహారం ఇచ్చే కెసిఆర్ మీద దుష్ప్రచారం చేస్తారా ఖబర్దార్ బిజేపి అని హెచ్చరించారు. ముందు మీరు పాలించే రాష్ట్రాలలో నష్ట పరిహారం ఇచ్చి ఇక్కడ మాట్లాడండి అని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం వడగండ్ల వాన కురిసి నష్టపోయిన ప్రతి పంటను పరిశీలించడానికి రామడుగు మండలానికి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణ సహాయం క్రింద నష్టపోయిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు ప్రకటించాడని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి నియోజకవర్గంలోని రైతులకు ఎకరాకు పదివేల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నష్ట పరిహారం విడుదల చేసిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఏ కారణం చేత చనిపోయిన ఐదు లక్షల ప్రమాదబీమ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, నష్టం జరిగినటువంటి ప్రతి రైతును ఆదుకుంటామని అన్నారు. ప్రతి పక్షాల మాట విని ఆగం కావద్దని తెలిపారు. రైతును రాజు చేయడం ప్రభుత్వం ద్యేయమని అన్నారు. రైతుల అకౌంట్‌లో జమ అవుతాయని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. దేశానికి అన్నం పేట్టే రైతన్నను కంటికి రెప్పలా కాపాడుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిసి కులాలకు అందించే ఆర్థిక సాయం గడువు పెంచాలి

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్**



**చొప్పదండి ప్రభాతావార్త:**
చొప్పదండి మండల కేంద్రంలోని ఒబిసి మోర్చా మండల అద్యక్షులు పెద్ది వీరేశం ఆద్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ హజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు ప్రవేశపెట్టిన ఆర్థిక సహాయం కోసం ఈ నెల 20 తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొమ్మని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలంటే కులము ఆదాయం సర్టిఫికెట్ అవసరం ఉన్నందున లబ్దిదారులు సంబందిత మండల తహసీల్దార్‌కు దరఖాస్తులు చేసుకున్నప్పటికి మీసేవా ఆన్‌లైన్ సరైన పద్దతిలో ఆన్‌లైన్ సేవలు సహకరించకపోవడంతో లబ్దిదారులు మీసేవా, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. సంబందించినటువంటి అదికారులు అడిగితే ఆన్‌లైన్ సర్వర్ ఓపేన్ కాకపోవడంతో కులము ఆదాయం దృవీకరన పత్రాలు అందించలేకపోతున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఈ నెల 20 వరకు ఉన్నటువంటి గడువును 30 తేది వరకు పెంచి నిరుపేదలైనటువంటి బిసిలకు అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా సచివాలయాల ముందు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, దళిత మోర్చా మండల అద్యక్షులు లింగంపల్లి కళ్యాణ్, ఎడ్ల సురేష్, ముద్దం చందు, అఖిల్, కంకణాల సంతోష్‌కుమార్, చేటిపల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మరో చిన్నారికి విద్యా ఫౌండేషన్ చేయూత

**- కేజి నుండి పిజి వరకు చదివించడానికి దత్తాత**



**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని విద్య ఫౌండేషన్ సేవలు మరింత నిరుపేదలకు విస్తరిస్తూ అపన్నహస్తం అందిస్తున్నాయి. గత కొద్ది రోజుల క్రిందట ఒక బాలునికి కేజి నుండి పిజి వరకు చదివించడానికి ముందుకు వచ్చిన విద్య ఫౌండేషన్ సభ్యులు నేడు మరో నిరుపేద చిన్నారికి విద్య ఫౌండేషన్ అపన్న హస్తం అందించి మానవత్వాన్ని చాటుకుంది. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన సామల సుజాత మల్లేశం దంపతులకు గగన అనే చిన్న పాప ఉంది. గత నాలుగు సంవత్సరాల క్రిందట తల్లి సుజాత అనారోగ్యంతో మరణించడంతో తండ్రి మల్లేశం కిరాణం షాపులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ విద్య ఫౌండేషన్‌ను సంప్రదించడంతో అ చిన్నారికి కెజి నుండి పిజి వరకు చదివించేందుకు విద్యా ఫౌండేషన్ ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకుంది. ఈ కార్యక్రమంలో విద్యా ఫౌండేషన్ చైర్మెన్ పచ్చునూరి తిరుపతి, సభ్యులు సామల వెంకటేశం, కటుకం నారాయణ, తాటిపెల్లి శివ, మహేశుని మల్లేశం, మామిడి రాజేష్‌పవార్, దాసరి మునిందర్, తాటిపెల్లి సందీప్, పైడ మహేష్, వల్లాల జగన్, బొద్దుల వెంకటేశం, సిరిపురం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మీద వ్యతిరేకతను దృష్టి మల్లించేందుకే బిసి లకు లక్ష పథకం



**చొప్పదండి ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం మీద బడుగు బలహీన వర్గాలకు తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని దాని దృష్టి మల్లించేందుకే ప్రభుత్వం కుల వృత్తులకు లక్ష రూపాయల లోన్ పథకాన్ని తెరమీదికి తీసుకుని వచ్చిందని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దళిత బందు లాగే కుల వృత్తులకు ఇచ్చే లక్ష రూపాయలు ఉంటుందని అన్నారు. ఎన్నికల ముందు దళితబందును ప్రవేశపెట్టారని చొప్పదండి నియోజక వర్గంలో ఎంతమందికి దళితబందు ఇచ్చారని ప్రశ్నించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని బిసిలకు బిసి కార్పోరేషన్, ఎస్‌సిలకు ఎస్‌సి కార్పోరేషన్‌ద్వారా ప్రతి ఇంటికి లబ్ది చేకూరేవిధంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని అన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రణాళిక

**- నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య**



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి నియోజక వర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికతోపాటు కార్యచరణ అదిష్టానం అదేశాల మేరకు రూప కల్పన చేస్తున్నామని నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శనివారం చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలో పలువురు టిడిపి నాయకులను తాము ప్రత్యేకంగా కలిసామని అన్నారు. వారందరూ పార్టీ పట్ల సానూకులంగా ఉండి, స్పందించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజక వర్గానికి గతంలో కీలకంగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం పూర్వ వైభావానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన తెలుగుదేశం విస్తరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది దామేర సత్యం, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జీ ఆవునూరి దయాకర్‌రావు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ నియోజక వర్గ అద్యక్షులు బొలుమల్ల సధానందం పాల్గొన్నారు.

# బీజేపీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

## -దళితుల అభివృద్ధి మోడీ లక్ష్యం

మానకొండూర్, ప్రభాతవార్త :

బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష అన్నారు. శనివారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో ఓఫంక్షన్ హాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు కొప్పు భాష హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ 9ఏళ్ల పాలనలో తీసుకున్న చారిత్రక, సాహసపోపేత నిర్ణయాలతో భారతదేశ దిశా దశ మారిందని, దీంతో దేశ కీర్తి ప్రపంచంలోనే మార్మోగుతుందాన్నరు. భారతీయ జనతా పార్టీలోని మోర్చాలన్నీ మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని, 9ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ సుపరిపాలన విజయాలను, పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను మానకొండూర్ నియోజకవర్గ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ప్రతి ఇంటికి చేరేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భారతీయ జనతా పార్టీలో మోర్చాలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి పంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పార్టీకి అనుబంధంగా బీసీల కోసం ఓబీసీ, దళితులు, గిరిజనులకు ఎస్సీ, ఎస్టీ మోర్చా, రైతులకు కిసాన్ మోర్చా, మైనార్టీలకు మైనార్టీ మోర్చా, మహిళలకు మహిళామోర్చా, యువతకోసం భారతీయ జనతా యువమోర్చాల విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 9ఏళ్లలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిందని, దేశాభివృద్ధికోసం ఎనలేని కృషి చేసిందన్నారు. దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధివైపు ప్రయాణించేటట్లు చర్యఉ తీసుకుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం విజయవంతమైన పథకాలను తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజానికానికి బీజేపీ మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించే బాధ్యతలను మోర్చాలే తీసుకోవాలన్నారు. మోర్చాలు మరింత బలోపేతం కావాలని, రాజకీయ సంఘటితశక్తిగా నిలవాలన్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 9ఏళ్లలో మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక, సాహసోపేత నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అందులో ముఖ్యంగా 370 ఆర్టికల్, ఓబీసీ కమీషన్‌కు రాజ్యాంగ హోదా, త్రిబుల్ తలాక్, అయోధ్య రామ మందిరం, వన్ నేషన్ వన్ రేషన్, నోట్ల రద్దు, స్వచ్ఛభారత్, డిజిటల్ ఇండియా, డిజిటల్ లావాదేవీలు, నేషనల్ హైవేస్, ఎన్ఆర్సి, సిఏఏ, మేకిన్ ఇండియా, విదేశాంగ విధానం, ఆత్మనిర్భర్ భారత్, 220కోట్ల ఉచిత కరోనా వ్యాక్సిన్ దోసులు, ఆయుష్మాన్ భారత్, 80కోట్ల మందికి మూడేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం, భారీ సబ్సీడీతో ఎరువులు, నూతన విద్యా విధానం లాంటి నిర్ణయాలను ప్రజల మధ్యలోకి విస్తృతంగా తీసుకువెళాలన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో దేశం విశ్వఖ్యాతిని పొందిందని, సబ్‌కాసాత్, సబ్‌కావికాస్, సబ్‌కావిశ్వాస్, సబ్‌కాప్రయాస్ బీజేపీ ప్రభుత్వం ఆలోచన విధానంతో మోడీ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం పాలన కొరసాగిస్తుందన్నారు. దేశంలో డిజిటల్ లావాదేవీల కోసం భీమ్ పేరుపై యాప్ తీసుకువచ్చిన గొప్ప ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వమే అన్నారు. 12మంది దళితుల్ని కేంద్ర మంత్రులుగా ఉన్నారని, మైనార్టీ, దళితులు, గిరిజనులు రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. బీజేపీ ఎప్పుడు దళితులకు వ్యతిరేక కాదని, దళితులకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరువు ఎల్లన్న, డాక్టర్ పుల్లెల పవన్, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, దళిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి, మోర్చా కోఆర్డినేటర్ జాడీ బాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిన మల్లేశం, మాడా వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, కార్యదర్శి రంగు భాస్కరచారి, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్‌చంద్ర, సమ్మిరెడ్డి, అధ్యక్షుడు కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణుప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జగదీశ్వరచారీ, శంకర్, నాగసముద్రాల సంతోష్, మానకొండూర్ నియోజకవరంగం బీజేపీ నాయకులు, కార్యకర్తలు వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమదంలో సర్పంచ్ మృతి..

## కనుకులగిద్దెలో విషాదం.. అంత్యక్రియలకు హజరైన ఈటల..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామానికి చెందిన సర్పంచ్ గోపు కొమురారెడ్డి (53) శనివారం తెల్లవారుజామున శంకరపట్నం సమీపంలోని గొల్లపల్లి వద్ద ఎ దురుగా వస్తున్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న చెట్టును డీకొ ని కొము రారెడ్డి అక్క డిక్కడే మృతి చెందిన ట్లు పోలీసులు తెలి పారు.

ఉదయం 6.30 గంటల వరకు ఈ విషయం బయటకు రాలేదు. రోడ్డున పోయే వాహానాదారులు శంకరపట్నం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. కారులో ఉన్న మృతదేహాన్ని కనుకులగిద్దె సర్పంచ్ బిజెపి కొమురారెడ్డి గుర్తించారు. కొమురారెడ్డి గతంలో బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా పనిచేసారు. గత 20సంవత్సరాలుగా క్రీయశీల రాజకీయాలలో కొమురారెడ్డి తన వంతు పాత్ర పోషించారు. హుజురాబాద్ శాసనసభ్యులు బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అనుచరుడిగా బిజెపి పార్టీలో క్రీయశీల పాత్ర పోషిస్తున్నారు. కొమురారెడ్డి మరణవార్తతో ఒక్కసారిగా హుజురాబాద్ మండలంతో పాటు కనుకులగిద్దె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొమురారెడ్డి మరణవార్త తెలుసుకున్న బిజెపి శాసనసభ్యులు ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమునారెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ధర్మారావు, కరీంనగర్ మాజీ జెడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, అందె బాబన్న, వే ణు ం గో పా ల్ రె డ్డి లు ం హుటాహుటిన కనుకులగిద్దె గ్రామానికి చేరుకున్నారు. కొమురారెడ్డి పార్థివ దేహాన్ని చూసి ఈటల దంపతులు కన్నీంటి పర్యాంతమయ్యారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వ్యక్తిగతంగా, పార్టీపరంగా కొమురారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామని ఈటల రాజేందర్ అన్నారు. కొమురారెడ్డి అంకితభావం కలిగిన ప్రజాప్రతినిధి అని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై నోటిలో నాలుకలాగా కలిసిమెలిసి ఉండేవాడని ఆయన మృతి హుజురాబాద్ నియోజకవర్గానికి తీరని లోటు అని ఈటల రాజేందర్ అన్నారు. కనుకులగిద్దె గ్రామానికి కరీంనగర్ జిల్లా నలుమూలాల నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు ఆశేశంగా తరలివచ్చారు. ఈ ప్రమాదంపై శంకరపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బిసి లోన్ల దరఖాస్తు గడువు పొడగించాలి

## - కులం, నివాసం, ఆదాయం సర్టిఫికేట్ల జారీలో జాప్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతి వృత్తుల వారికి పరిమితం చేసిన లక్ష రూపాయల ఆర్థిక సహాయం దరఖాస్తు గడువును పెంచాలని హిందూ మజ్దూర్ సభ హెచ్ఎంఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తోట వేణు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఈ మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా బిసి కులాలకు ఒక్క లోన్ కూడా ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడంతో ఓబిఎంఎంఎస్ సైట్ నిర్వీర్యమైందని అన్నారు. ఇటీవల మళ్లీ ఎన్నికల వేళ తెరలేపిన బిసి లోన్ ప్రకియలో, అర్హుల జాబితాలో కేవలం 14 బిసి కులాలకే అవకాశం కల్పించి, మిగతా 100 బిసి కులాలపైన వివిక్ష చూపడం తగదని పేర్కొన్నారు. బిసి కులాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా సంబంధిత సర్టిఫికేట్ల జారీలో తీవ్ర జాప్యం జరుగుతూ, మీసేవ సర్వర్లు మొరాయిస్తూ తీవ్ర కాలయాపన జరిగి దరఖాస్తుదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున తక్షణమే దరఖాస్తు గడువును మరో మూడు నెలల పాటు అందుబాటులో ఉంచాలని తోట వేణు కలెక్టర్‌ను కోరారు.

# తొగర్రాయిలో గడపగడపకు కాంగ్రెస్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొగర్రాయి, జెండాపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో శనివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు పాదయాత్ర చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలన వైఖరిని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను, హామీలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులున్నారు.

# ముస్లిం యువతీ వివాహానికి ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీకి చెందిన షరీఫ్ కూతురు వివాహానికి కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను సహాయం కోరగా, వెంటనే ఆయన స్పందించారు. యువతి వివాహానికి 5వేల నగదు, పట్టుచీరను కెసిఆర్ సేవాదళం నాయకుల ద్వారా శనివారం అందించారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం జిల్లా నాయకుడు బొద్దుల వెంకన్న, పద్మశాలి సంఘం నాయకులు వలస భాస్కర్, పెగడ పరుశ రాములు తదితరులున్నారు.

## ఈసెంట్రా-2కె23 పోస్టర్ ఆవిష్కరణ...

తిమ్మాపూర్,(ప్రభాత వార్త):



మండల పరిధిలోని రామకృష్ణా కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సీఈ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22,23 రెండు రోజుల పాటు నిర్వహించే ఈసెంట్రా -2కె23 నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోజియం పోస్టర్ ను కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్,జి.శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యాదర్శి జి.శ్రీనివాస్ రెడ్డి మెంబర్ విశ్వనాథ్ వినోద్,ప్రిన్సిపాల్,సీ.హెచ్.శ్రీనివాస్, గార్లు సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ కార్యాక్రమంలో వెంకట్ రెడ్డి ,అధ్యాపకులు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ కౌన్సెలింగ్

మైటీంక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా, జిడికె 11వ గని, ఒసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సెలింగ్‌ను శనివారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించారు. మొత్తం 660 క్వార్టర్లకు గాను 173 మంది ఉద్యోగులు దరఖాస్తు చేరసుకోగా, కౌన్సెలింగ్‌కు 61 మంది హాజరు అయ్యారు. వీరిలో 52 మంది క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం బచ్చ రవీందర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు

# గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

త్రిపురారం,జూన్17,(ప్రభాతవార్త):



గిరిజనులుసాంఘికంగా,సామాజికంగా, ఆర్థికంగా,రాజ ీయంగా,విద్యా ఉద్యోగ ంాగాల్లోఅభ్యున్నతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గిరిజన దినోత్సవంలో భాగంగా ఆయన స్వంత గ్రామం సత్యంపాడు తండా,రూప్లాతండా తదితరతండాల్లో నిర్వహించిన గిరిజన దినోత్సవం వేడుకలలోఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గిరిజన కుల పెద్దలు,మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ,సంప్రదాయ నృత్యాలు,వాయిద్యాలతో ఆడుతూ పాడుతూ ఘన స్వాగతం పలికారు.ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,ఎంపిడిఓ ఆర్.అలివేలు మంగమ్మలతో కలిసి ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు 3,146 గిరిజన,ఆదివాసి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా చేయడంతో పాటు విద్యా ఉద్యోగరంగంలో 10శాతం రిజర్వేషన్ పెంచడం, హైదరాబాద్‌లో బంజారా ఆదివాసం భవనాలు చేయడంతోపాటు, కుమ్రంభీం,సంత సేవాలాల్ జయంతులను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించడం,సమ్మక్క సారక్క తదితర ఆదివాసి,గిరిజన జాతరలకు ప్రభుత్వం ఆర్థికంగా సాయం చేయడం హర్షించతగ్గ విషయమని అన్నారు. గిరిజన సమగ్రాభివృద్ధే లక్ష్యంగా టిఎస్‌ప్రైడ్ ద్వారా 13,264 మంది ఔత్సాహికులైన గిరిజన పారిశ్రామికవేత్తలకు 639కోట్ల రూపాయల ఆర్థిక సాయం, ప్రత్యేక అర్థిక నిధి చట్టం కింద స్వయం ఉపాధి పథకాలకు ఆర్థిక సాయం,గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాలలు,కళాశాలలు, ఏర్పాటు చేయడంతో పాటు 101 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు సిఎం కెసిఆర్ దార్శనికతతో గిరిజనులకు విద్యాధికులుగా,పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారుగా, రాజకీయాల్లో రాణించి అభివృధినద బాటలో పయనించేందకు కృషి చేస్తున్నఆయనకు మనమందరం బాసటగా నిలవాలన్నారు.దశాబ్ది ఉత్సవాలలో ప్రత్యేకంగా గిరిజనదినోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం గిరిజన కుల పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధన్ సింగ్ నాయక్,సర్పంచ్‌లు సుశీల నాయక్,హనుమంతు నాయక్,బాజు జయరాం నాయక్, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు ధనావత్ రవినాయక్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయానికి విరాళం

పెన్‌పహాడ్, జూన్ 17, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి అనిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రిన్సిపల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మురహరి రెడ్డి రూ.75 వేల ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్ బొలక బొబ్బయ్యకు శనివారం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మురహరిరెడ్డి మాట్లాడుతూ దైవచింతన మానసిక ప్రశాంతతకు, క్రమశిక్షణ కలిగిన మానవ మనుగడకు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ఆలయ నిర్మాణం కోసం ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి కష్టపడుతున్న బొలక బొబ్బయ్య కమిటీ బృందాన్ని ఆయన అభినందించారు.

## ఈద్గా మినార్ నిర్మాణానికి ఎంపి కోమటిరెడ్డి లక్ష రూపాయలు విరాళం

చిట్యాల రూరల్, జూన్ 16 (ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఈద్గా మినార్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సభ్యులందరూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి కోమటిరెడ్డి ఈద్గా మినార్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు తన వంతుగా లక్ష



రూపాయల నగదు విరాళాన్ని మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్‌కు శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వపరమైన నిధులను కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపి కోమటిరెడ్డికి మస్జిద్ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకేసారి రుణమాఫీ చేయాలి

నాంపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణమాఫీ ఒకేసారి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే సహాయం వడ్డీలకే సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విడతల వారీగా కాకుండా ఒకేసారి రుణమాఫీతో పాటు రైతుల నాలుగు స ంవత్సరాల వడ్డీ భారం మొత్తం ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

చింతపల్లి,జూన్17,(ప్రభాతవార్త):



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ గిరిజన దినోత్సవం చింతపల్లి మండలం ప్రశాంతపురితండా గ్రామ పంచాయితి గ్రామ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభకు ఎంపిటిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యంఅని తెలిపారు. గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తమ తండాలను,గూడాలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించిందని,దేశంలో గిరిజన,బంజారాలకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడు ముఖ్యమంత్రి కెసిఆర్‌అని కొనియాడారు.గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ సేవలను గుర్తించింది కెసిఆర్ మాత్రమే అని, గిరిజన సోదరులు సేవాలాల్‌ను గుర్తించుకున్నట్లే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గుర్తుంచుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామ పెద్దలు కేతావత్ అచ్చ, కేతావత్ బిచ్చయ్య,కేతావత్ పూర్యే, ఇస్లావత్ కస్నా, ఇస్లావత్ సీతలను ఎంపిటిసి,గ్రామ సర్పంచ్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతపురితండా గ్రామ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్‌నాయక్, గ్రామ సెక్రటరీ స్వాతి కుమార, టిఏ పద్మ, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ సంప్లిమెంటరి పరీక్షలు

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ సంప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత కొనసాగుతున్నాయి.శనివారం జరుగుతున్న ఇంటర్ సంప్లిమెంటరి పరీక్షలు మొదటి సంవత్సరం జనరల్ 1163 మంది వోకేషనల్ 19 మంది మొత్తం 1182మందికి జనరల్ 1093, వొకేషనల్ 13 మంది,మొత్తం 1106 విద్యార్థులు హాజరయ్యారు. 76 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.రెండవ సంవత్సరం జనరల్ 581 మంది వోకేషనల్ 6 మంది మొత్తం 587 మందికి జనరల్ 522 వొకేషనల్ 3 మంది,మొత్తం 525 విద్యార్థులు హాజరయ్యారు.62 మంది గైర్హాజయ్యారు

## వంట మనుషుల కోసం ధరఖాస్తులు చేసుకోవాలి

నాంపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేసేందుకు ఒక హెడ్ కుక్, ముగ్గురు అసిస్టెంట్ కుక్‌లు ఈ నెల 22 సాయంత్రంలోగా కెజిబివి స్పెషల్ ఆఫీసర్‌కు ధరఖాస్తులు అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి గురవారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్ 10వ తరగతి, అసిస్టెంట్ కుక్‌లు 7వ తరగతి ఉత్తీర్ణత సాధించడంతో పాటు ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## మత్స్యగిరి క్షేత్రంలో సీల్డ్ టెండర్స్ కం బహిరంగ వేలం

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యగిరి లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవస్థానంలో 2023-24 సంవత్సరంకు సీల్డ్ టెండర్స్ కం బహిరంగ వేలం ఈనెల 10న ప్రకటను అనుసరించి వేలాన్ని ఈనెల 28వ రోజున ఉదయం 12 గంటలకు గుట్టపై నిర్వహించడం జరుగుతుంది. , కొబ్బరికాయలు అమ్ముకొనుట, వాహన టోల్ గెట్, ఫోటో స్టూడియో నిర్వహణకు, పూలదండలు సప్లయ్ చేయుట కొరకు దారాదత్తు డిడి చెల్లించి ఆసక్తి గల వార్లు పాల్గొనవచ్చునని ఈఓ ప్రకటనలో తెలిపారు.

# చదువుతో మంచి స్థానాన్ని పొందవచ్చు

**- పిల్లలు బడిలో ఉంటే మంచి రక్షణ ఉంటుంది**

**- సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** శనివారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జలరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ అండ్ సీనియర్ సివిల్ జడ్జీ వెంకటేశ్ పాల్గొని, బాల కార్మిక చట్టం, పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, ఆపద ఉన్నప్పుడు న్యాయ సహాయం ఏవిధంగా పొందవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా, సినిమాలు ప్రభావంతో ఎలా మోసపోతున్నారు. వాటి నుండి ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశాలపైన అవగాహన కల్పించారు. ఏదైనా ఆపద ఉంటే 1098, 100, 181కి కానీ ఫోన్ చేసి



సహాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సంపత్, లీగల్ ఎడ్ కౌన్సిల్ టి.మహేష్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టీమ్ మెంబర్స్ పుష్పలత, నరేంద్ర, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్లపల్లి గ్రామ పంచాయితీకి ఐఎస్ఓ గుర్తింపు

**రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** పంచాయితీ రాజ్,గ్రామీణా అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలలో గ్రామ పంచాయతీ అభివృద్దిలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకుగాను కరీంనగర్ జిల్లాలో పర్లపల్లి గ్రామ పంచాయితీ ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ పొందిన ఏకైక గ్రామ పంచాయితీగా చరిత్రసృష్టించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతీలో జరిగిన పల్లెప్రగతి దినోత్సవంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జగదీష్ రెడ్డి గార్ల చేతుల మీదుగా సర్పంచ్ మాదాడి భారతీ దేవి ఆవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్,గ్రామీణా భివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,కమీషనర్ హన్మంత రావు బిఆర్ఎల్ పి కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి,యంపిపి,కేతిరెడ్డి వనితి దేవేందర్ రెడ్డి,మండల అద్యక్షులు రావుల రమేష్,యంపీడిఓ రవిందర్ రెడ్డి పాల్గోన్నారు.

# గిరిజనుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి

మొదటి పేజీ తరువాయి..





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ**

లంబాడి తండా గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ అలాగే గుగులోతు లక్ష్మి, శ్రావణి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక లంబాడితండాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు చేసి అలాగే పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లాలో గిరిజన జనాభా చాలా తక్కువగా ఉందని, సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 500 జనాభా ఉన్న గిరిజన అవాసాలను, నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల వేడుకలలో భాగంగా నేడు ఆ గ్రామ పంచాయతీ లలో గిరిజనోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేసిందని, లంబాడి తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని, మన జిల్లాలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా దాదాపు 50 నుంచి 60 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, మరింత మంది గిరిజన విద్యార్థులు లబ్ధి పొందేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. లంబాడితండా గ్రామంలో ఎస్ఆర్ఎస్‌పి భూములు, ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారని, పాత అసైన్‌మెంట్ చేసి ఉన్నట్లయితే వెంటనే పట్టాలు అందించే చర్యలు తీసుకుంటామని, నూతనంగా అసైన్‌మెంట్ చేసేందుకు ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం గిరిజనుల కోసం 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, ప్రజలు ఆ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని తెలిపారు. ఓదెల మండలం కేంద్రం నుంచి లంబాడితండా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే దిశగా ఆర్టీసీ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం 500 అందించే వివిధ పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులకు అందే విధంగా అవసరమైన చర్యలు పటిష్టంగా జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..... గతంలో కనీస మౌళిక సదుపాయాలు ఉండేవి కాదని, పది సంవత్సరాల క్రితం రోడ్డు లేక లంబాడి తండా గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. గిరిజనుల సమగ్ర వికాసానికి సిఎం కేసీఆర్ అనునిత్యం కృషి చేస్తున్నారని లంబాడి తండా గ్రామంలో 4 కోట్ల 30 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామని, గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల కోసం 20 లక్షలు ఖర్చు చేశామని, మరో 10 లక్షలు సిసి రోడ్ల కోసం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న లంబాడి తండా గ్రామపంచాయతీలో 12 లక్షల 41వేలతో స్మశాన వాటిక, 2 లక్షల 30 వేలతో డంపింగ్ యార్డు, 2 లక్షల 39 వేలతో పల్లె ప్రకృతి వనం, నూతన ట్రాక్టర్, ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళా సంఘాల కోసం మహిళా భవన నిర్మాణానికి ప్రభుత్వం 15 లక్షల మంజూరు చేసిందని తెలిపారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు గొప్పగా ఎదగాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం గిరిజన పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, బెస్ట్ అవైలబిల్ స్కీమ్ వంటి పథకాల ద్వారా నాణ్యమైన విద్య గిరిజనులకు అందిస్తుందని విదేశాలలో చదవే వారి కోసం ప్రత్యేకంగా 20 లక్షల స్కాలర్ షిప్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నారని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకుంటూ 100 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందాలని, అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో నుండి ప్రాథమిక పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. సభా ప్రాంగణంలో లంబాడీ తండాలో సంబంధించిన ఛాయ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయగా, పలువురు గ్రామస్థులు, గిరిజనులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, తహశీల్దార్ కె. రమేష్, గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, ఎంపిపి కునారపు రేణుకాదేవి, పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఎంపివో వాజీద్, ఏపిఎం లత మంగేశ్వరీ, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్, గుండేటి మధు యాదవ్, పల్లె ఓదెలు, పిట్టల రవికుమార్, ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ, గుగులోతు పర్శ, దేవిలాల్ సేవి, వార్డు సభ్యులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిహెచ్ వైద్యురాలు డాక్టర్ ఆర్.శ్రీదేవిని సస్పెండ్ చేసిన కలెక్టర్

**- సంజాయిషీ ఇవ్వాలని ఆదేశాలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** శిశు మరణం సంఘటనలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్.శ్రీదేవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాంపూర్ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల మమతను డాక్టర్ ఆర్.శ్రీదేవి జూన్ 14న ఔట్ పేషంట్‌గా పరిశీలించి, మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. జూన్ 14న డ్యూటీ డాక్టర్‌గా ఉన్న గైనకాలజిస్ట్ డాక్టర్ కె.రుక్మిణి ఆధ్వర్యంలో గర్భిణీ కొప్పుల మమతకు వైద్య చికిత్సలు అందాయి. జూన్ 15న డ్యూటీ డాక్టర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ ఆర్.శ్రీదేవి సాయంత్రం కొప్పుల మమతకు ప్రసవం చేయగా, శిశువు మరణించడం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు డిసిహెచ్ఎస్ ప్రాథమిక నివేదికను సమర్పించారు. జిల్లా కలెక్టర్ ప్రాథమిక నివేదిక ఆధారంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా లేని డాక్టర్ ఆర్.శ్రీదేవిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14న డ్యూటీ డాక్టర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ కె.రుక్మిణి, గైనకాలజిస్టుకు సంజాయిషీ ఇవ్వాల్సిందిగా సూచిస్తూ కలెక్టర్ మెమోజారీ చేశారు. శిశువు మరణ సంఘటనపై రామగుండం మెడికల్ కాలేజీలో డాక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీధేవి, డాక్టర్ శిరోమణి, డాక్టర్ భానులతో కూడిన వైద్య బృందాన్ని కలెక్టర్ నియమించి, విచారణ చేపట్టి పూర్తి నివేదికను అందించాలని ఆదేశించారు.

# ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించడం మనందరి బాధ్యత

**- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించడం మనందరి బాధ్యత అని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భారంగా శనివారం సింగరేణి అంగడి బజారులో వినియోగదారులకు జిఎం చింతల శ్రీనివాస్ జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గుడ్డ సంచులు వాడాలని, పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని కోరారు. ప్లాస్టిక్ సంచుల వలన మానవులకే కాకుండా ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని, దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తమవంతు కృషి చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ కూడా నిత్యవసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగులను తీసుకెళ్లాలని, దీని ద్వారా ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీవో బంగారు సారంగపాణి తదితరులున్నారు.



# జూన్ 18న తెలంగాణ మంచినీళ్ల పండుగ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 18న తెలంగాణ మంచినీళ్ల పండుగ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మంచినీళ్ల పండుగ వేడకలలో అంతర్గాం మండలంలోని ముర్మూర్‌లో ఉన్న 160 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆదివారం ఉదయం 8 నుంచి జిల్లాలోని విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు సందర్శించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా జిల్లాలోని మున్సిపాలిటీలకు, గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీటి సరఫరా జరిగే విధానాన్ని వివరించడం జరుగుతుందని, సాయంత్రం 3గంటల నుంచి 6గంటల వరకు ప్రత్యేకంగా ప్రజల సందర్శనార్థం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ తెరిచి ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఉదయం 8గంటల నుంచి 10.30గంటల వరకు పలు కార్యేక్రమాలు నిర్వహించి గతంలో ఉన్న త్రాగునీటి కష్టాలు, ప్రస్తుత పరిస్థితి, మెరుగైన తాగునీటి సరఫరా, తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చర్చించడం, మిషన్ భగీరథ తాగునీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంచినీటి పండుగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.